04 . 08. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

సోమవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 68 , పేజీలు : 12 వెల:రూ.5/-

SIMULANEOUSLY PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



హైదరాబాద్, నాంపల్లి, ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సత్ సంఘ్‌కు చెందిన రాష్ట్రసంత్ గురుదేవ్ శ్రీ లలితప్రభ్ జీ మహారాజ్ చాతుర్మాలను ప్రారంభించారు,

**హైదరాబాద్ ఆగస్టు 03 వెలుతురు:**

## 968 టీఎంసీల నీటి వాటా వినియోగించుకునేలా

# ప్రాజెక్టుల నిర్మాణం...



రామగుండం ఎత్తిపోతల పథకాన్ని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి ప్రారంభించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

- తుమ్మిడి హెట్టి , ఇచ్చం పల్లి వద్ద బ్యారేజీ నిర్మాణం
- 3 కోట్ల 17 లక్షల జనాభాకు నెలకు 6 కిలోల సన్న బియ్యం రేషన్ సరఫరా
- పత్తిపాక రిజర్వాయర్ డిపిఆర్ తయారీకి కోటి 10 లక్షల మంజూరు
- 3 బ్యారేజీలు లేకుండా రికార్డు స్థాయిలో 2 కోట్ల 81 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి
- రామగుండంలో ప్రత్యేక పారిశ్రామిక వార్డు ఏర్పాటుకు కృషి
- రాష్ట్ర నీటి పారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**కరీంనగర్ ఆగస్టు 03 వెలుతురు:** గోదావరి నదిలో తెలంగాణ రాష్ట్రానికి ఉన్న 968 టీఎంసీల నీటి వాటా సంపూర్ణంగా వినియోగించు కునేలా ప్రాజెక్టుల నిర్మాణం చేస్తామని రాష్ట్ర నీటి పారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం అంతర్గాం మండలంలోని గోలివాడ వద్ద రామగుండం ఎత్తిపోతల పథకాన్ని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, దుదిళ్ళ శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారులు హర కర వేణుగోపాల్ ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులు, స్థానిక శాసనసభ్యులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రామగుండం ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం పూర్తి చేసిందని అన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారికి కోటీ పది లక్షల రూపాయలు మంజూరు చేశామన్నారు.



రామగుండం ఎత్తిపోతల పథకం ద్వారా 75 కోట్లు ఖర్చు చేసి అంతర్గాం, ముర్మురు, బ్రాహ్మణ పల్లి ,ఎల్లంపల్లి సోమనపల్లి,



## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మెగాస్టార్ చిరంజీవి

హైదరాబాద్‌లోని సీఎం నివాసంలో జరిగిన సమావేశం

## గడ్కరీ ఇంటికి బాంబు బెదిరింపు...

- గంటల్లోనే నిందితుడిని పట్టుకున్న పోలీసులు!
- బాంబ్ స్క్వాడ్ తనిఖీలు.. నకిలీ కాల్‌గా నిర్ధారణ
- కాల్ చేసింది మద్యం షాపులో పనిచేసే వ్యక్తిగా గుర్తింపు



**నాగ్‌పూర్ ఆగస్టు 03 వెలుతురు:** కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ నివాసానికి బాంబు బెదిరింపు రావడం మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో తీవ్ర కలకలం సృష్టించింది. ఆదివారం ఓ ఆగంతకుడు ఫోన్ చేసి, గడ్కరీ ఇంట్లో బాంబు పెట్టినట్టు బెదిరించాడు. ఈ సమాచారంతో నగర పోలీసులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. వెంటనే ఉన్నతాధికారులు



## కేసీఆర్ వల్లే ఏపీ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు చేపట్టింది

- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ సంచలన ఆరోపణ
- రాయలసీమను రతనాల సీమ చేస్తానన్న కేసీఆర్‌ను గుర్తుచేసిన వైనం
- తెలంగాణ ప్రయోజనాలను కేసీఆర్ విస్మరించారని తీవ్ర విమర్శ
- నిజామాబాద్ జిల్లా కార్యకర్తల సమావేశంలో వ్యాఖ్యలు

## ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కర్రుకాల్చి వాతపెట్టాలి

\- కేటీఆర్



## ఎన్నికల సంఘం పిలుపు... ఢిల్లీకి కేటీఆర్ బృందం

- ఆగస్టు 5న ఈసీఐ సమావేశానికి హాజరుకానున్న బీఆర్ఎస్
- కేటీఆర్ నేతృత్వంలో ఢిల్లీకి వెళ్లనున్న ప్రతినిధి బృందం
- ఎన్నికల సంస్కరణలు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌పై చర్చ
- బీఆర్ఎస్ పెండింగ్ వినతులపైనా చర్చించే అవకాశం
- ఓటర్ల జాబితా సవరణ వివాదం నేపథ్యంలో భేటీకి ప్రాధాన్యత

## ఏఐతో కొన్ని ఉద్యోగాలకు ముప్పు తప్పదు

- సాధారణ కోడింగ్, టెలిసేల్స్ పనులను ఏఐ చేయగలదని తెలిపిన బిల్ గేట్స్
- సంక్లిష్టమైన కోడింగ్ సవాళ్లను అధిగమించడానికి ఇంకా సమయం పడుతుందని వెల్లడి
- పారాలీగల్స్, ఎంట్రీ-లెవల్ అకౌంటెంట్ల వంటి ఉద్యోగాలకు ముప్పు తప్పదని అంచనా
- ఏఐ పురోగతి వేగం తనను చాలా ఆశ్చర్యపరిచిందని ఆయన వ్యాఖ్య



## మహిళల ఆర్థిక స్వావలంబనకై

# ప్రభుత్వం చేయూత

- ఏడాదిన్నర కాలంలోనే మహిళా సంఘాలకు రూ. 26 వేల కోట్ల వడ్డీ లేని రుణాలను
- కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యం
- సమీకృత మండల కార్యాలయాల భవన సముదాయాలకు ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి సీతక్క



*మహిళల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న చేయూతను సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకు సాగాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ శిశు సంక్షేమం, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క మహిళలకు పిలుపునిచ్చారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం మహిళల ఆర్థిక పరిపుష్టి కోసం విస్తృత స్థాయిలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని గుర్తు చేశారు.*



**నిజామాబాద్ ఆగస్టు 03 వెలుతురు:** నిజామాబాద్ జిల్లా మోస్రా, చందూర్ మండల కేంద్రాలలో నూతనంగా నిర్మించిన సమీకృత మండల కార్యాలయాల భవన సముదాయాలకు జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదివారం ప్రారంభోత్సవాలు చేశారు. అదేవిధంగా మోస్రాలో జనరల్ ఫంక్షన్ హాల్, చందూర్ లో నూతన గ్రామ పంచాయతీ భవనాలను ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్, రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు తదితరులతో కలిసి లబ్దిదారులకు రేషన్ కార్డుల మంజూరీ పత్రాలు, స్వయం సహాయక మహిళా సంఘాలకు వడ్డీ లేని బ్యాంకు లింకేజీ రుణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలలో మంత్రి సీతక్క మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మహిళల శ్రేయస్సును కాంక్షించే ప్రభుత్వం అని అన్నారు. అందుకే అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు. ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ

## బాపట్ల జిల్లా క్వారీ ప్రమాదంపై సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి

- పనిచేస్తుండగా కూలిన రాళ్లు.. కార్మికులు దుర్మరణం
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం
- ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలని అధికారులకు సూచన





**బాపట్ల ఆగస్టు 03 వెలుతురు:** బాపట్ల జిల్లాలోని బల్లికురవ క్వారీలో ఘోర ప్రమాదం చోటుచేసుకుని కార్మికులు ప్రాణాలు కోల్పోవడంపై

## అతి త్వరలో భారత్ లో బుల్లెట్ రైలు... 2 గంటల్లోనే ముంబై నుంచి అహ్మదాబాద్ కు!

- ముంబై-అహ్మదాబాద్ మధ్య బుల్లెట్ రైలు సేవలు అతి త్వరలో ప్రారంభం
- కేవలం 2 గంటల 7 నిమిషాలకు తగ్గనున్న ప్రయాణ సమయం
- గంటకు 320 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించనున్న రైలు
- వేగంగా సాగుతున్న 508 కిలోమీటర్ల హై-స్పీడ్ రైల్ కారిడార్ పనులు

**హైదరాబాద్ ఆగస్టు 03 వెలుతురు:** దేశ ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న బుల్లెట్ రైలు ప్రాజెక్ట్‌పై కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కీలక ప్రకటన చేశారు. ముంబై-అహ్మదాబాద్ మధ్య దేశంలోని మొట్టమొదటి బుల్లెట్ రైలు సేవలను అతి త్వరలోనే ప్రారంభిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ రైలు అందుబాటులోకి వస్తే, ఈ రెండు నగరాల మధ్య ప్రయాణ సమయం కేవలం 2 గంటల 7 నిమిషాలకు తగ్గిపోతుందని తెలిపారు. ఆయన ఇవాళ అయోధ్య ఎక్స్‌ప్రెస్, రేవా-పుణె ఎక్స్‌ప్రెస్, జబల్‌పూర్-రాయ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ,




బుల్లెట్ రైలు ప్రాజెక్ట్ పనులు చాలా వేగంగా జరుగుతున్నాయని వివరించారు. ఈ రైలు గంటకు 320 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుందని పేర్కొన్నారు. ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్ నుంచి గుజరాత్‌లోని వాపి, సూరత్, వడోదర, అహ్మదాబాద్ వంటి ప్రధాన నగరాలను కలుపుతూ 508 కిలోమీటర్ల పొడవైన హై-స్పీడ్ రైల్ కారిడార్ నిర్మాణం జరుగుతోందని ఆయన తెలిపారు. గుజరాత్‌లో చేపట్టనున్న మరిన్ని రైల్వే ప్రాజెక్టుల గురించి కూడా

(మొదటి పేజీ తరువాయి..)

# తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మెగాస్టార్ చిరంజీవి

**హైదరాబాద్ ఆగస్టు 03 వెలుతురు:**

టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో ఈ భేటీ జరిగింది. చిరంజీవి మర్యాదపూర్వకంగా సీఎంతో సమావేశమై మాట్లాడారంటూ సీఎంఓ కార్యాలయం ఈ భేటీకి సంబంధించిన వీడియోను 'ఎక్స్' ప్లాట్‌ఫారమ్‌లో పోస్టు చేసింది. కాగా, చిత్ర పరిశ్రమలోని సమస్యలపై చర్చించేందుకు సీఎం రేవంత్ రెడ్డిని చిరంజీవి కలిశారనే ప్రచారం జరుగుతోంది. తాజాగా, తెలుగు సినీ కార్మికుల ఫెడరేషన్ సమ్మెకు పిలుపునిచ్చిన సమయంలో ఈ భేటీ జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# గడ్కరీ ఇంటికి బాంబు బెదిరింపు...

అప్రమత్తమై, ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. హుటాహుటిన గడ్కరీ నివాసానికి చేరుకున్న పోలీసులు, బాంబ్ స్క్వాడ్ బృందాలు ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. ఇంటి ఆవరణతో పాటు లోపల కూడా క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. ప్రతి అంగుళాన్ని జల్లెడ పట్టినా ఎలాంటి పేలుడు పదార్థాలు లభ్యం కాలేదు. దీంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. ఇది కేవలం ఓ ఆకతాయి చేసిన నకిలీ కాల్ అని నిర్ధారణకు వచ్చారు. మరోవైపు, ఈ బెదిరింపు కాల్‌ను పోలీసులు చాలా సీరియస్‌గా తీసుకున్నారు. ఫోన్ నంబర్ ఆధారంగా దర్యాప్తు చేపట్టిన క్రైమ్ బ్రాంచ్ బృందాలు కొద్ది వ్యవధిలోనే నిందితుడి ఆచూకీని కనుగొన్నాయి. నాగ్‌పూర్‌లోని తులసి బాగ్ రోడ్డులో ఉన్న ఓ మద్యం దుకాణంలో పనిచేస్తున్న ఉమేష్ విష్ణు రౌత్‌గా నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అతడు ఎందుకు ఈ బెదిరింపు కాల్ చేశాడనే దానిపై పోలీసులు విచారణ జరుపుతున్నారు.

# కేసీఆర్ వల్లే ఏపీ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు చేపట్టింది

**నిజామాబాద్ ఆగస్టు 03 వెలుతురు:**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వల్లే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. తెలంగాణ ప్రయోజనాలను పణంగా పెట్టి, పొరుగు రాష్ట్రానికి లబ్ధి చేకూర్చేలా కేసీఆర్ వ్యవహరించారని ఆయన తీవ్రంగా విమర్శించారు. "గోదావరిలో 3 వేల టీఎంసీల మిగులు జలాలు ఉన్నాయి, వాటిని ఏపీ వాడుకోవచ్చు" అని గతంలో కేసీఆరే స్వయంగా చెప్పారని గుర్తుచేశారు. తెలంగాణను పక్కనపెట్టి, రాయలసీమను రతనాల సీమగా మారుస్తానని కేసీఆర్ హామీ ఇచ్చారని, ఆయన మాటలతోనే ఏపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు విషయంలో ముందుకు వెళ్లిందని స్పష్టం చేశారు. ప్రస్తుతం తమ ప్రభుత్వంపై సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. నిజామాబాద్ జిల్లాలో చేపట్టిన జనహిత పాదయాత్రలో భాగంగా జక్రాన్‌పల్లి మండలం అర్గుల్ గ్రామంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో మహేశ్‌కుమార్ గౌడ్ ఈ వ్యాఖ్యలు చేశారు.

# ఏఐతో కొన్ని ఉద్యోగాలకు ముప్పు తప్పదు

**హైదరాబాద్ ఆగస్టు 03 వెలుతురు:**

కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికత శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో, దాని ప్రభావంపై మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ఆసక్తికరమైన విశ్లేషణ చేశారు. ఏఐ రాకతో పారాలీగల్స్, ఎంట్రీ-లెవల్ అకౌంటెంట్ల వంటి కొన్ని ఉద్యోగాలు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఆయన అంగీకరించారు. అయితే, ఇదే సమయంలో అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఏఐ ఒక గొప్ప వరంగా మారుతుందని, అనేక రంగాల్లో ఉత్పాదకతను పెంచుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఏఐ సామర్థ్యాలపై మాట్లాడుతూ, టెలిసేల్స్, టెలి సపోర్ట్ వంటి పనులతో పాటు సాధారణ కోడింగ్ టాస్క్‌లను కూడా ఏఐ సమర్థవంతంగా నిర్వహించగలదని బిల్ గేట్స్ పేర్కొన్నారు. అయితే, అత్యంత సంక్లిష్టమైన కోడింగ్ సవాళ్లను ఎదుర్కొనే స్థాయికి ఏఐ ఇంకా చేరుకోలేదని స్పష్టం చేశారు. ఈ స్థాయికి చేరడానికి ఒకట్రెండు సంవత్సరాలు పడుతుందా లేక దశాబ్ద కాలం పడుతుందా అనే దానిపై నిపుణుల మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నాయని ఆయన వివరించారు. ఏఐ పరిశోధనలో కనిపిస్తున్న వేగవంతమైన పురోగతి తనను ఆశ్చర్యపరిచిందని గేట్స్ తెలిపారు. ముఖ్యంగా అల్ప ఆదాయ దేశాలలో విద్య, వైద్యం, వ్యవసాయం వంటి కీలక రంగాల్లో ఉత్పాదకతను పెంచడానికి ఏఐకి అపారమైన అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సరైన పద్ధతిలో వినియోగిస్తే, ఏఐ మానవాళి అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. గతంలో పరిశ్రమల్లోకి రొబోటిక్ ఆర్మ్స్ వచ్చినప్పుడు బ్లూ-కాలర్ ఉద్యోగాలపై ఎలా ప్రభావం పడిందో, ఇప్పుడు ఏఐ రాకతో వైట్-కాలర్ ఉద్యోగాలపై అలాంటి ప్రభావమే ఉంటుందని ఆయన పోల్చారు. ఈ మార్పులకు అనుగుణంగా ప్రపంచం సర్దుబాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.

## బాపట్ల జిల్లా క్వారీ ప్రమాదంపై

# సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి

ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్వారీలో పనులు నిర్వహిస్తుండగా ఒక్కసారిగా రాళ్లు కూలిపడటంతో ఈ విషాదం జరిగింది. ఈ ఘటనలో పలువురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు.ప్రమాద వివరాలు తెలిసిన వెంటనే సీఎం చంద్రబాబు స్పందించారు. కార్మికులు మృతి చెందడం పట్ల ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులతో మాట్లాడిన ఆయన, ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు. గాయపడిన వారికి తక్షణమే అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను సీఎం ఆదేశించారు. అదే సమయంలో, ఈ ప్రమాదం జరగడానికి దారితీసిన పరిస్థితులపై సమగ్ర విచారణ జరిపి, నివేదిక సమర్పించాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన భద్రతా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# అతి త్వరలో భారత్ లో బుల్లెట్ రైలు...

# 2 గంటల్లోనే ముంబై నుంచి అహ్మదాబాద్ కు!

అశ్విని వైష్ణవ్ ప్రస్తావించారు. పోర్‌బందర్-రాజ్‌కోట్ మధ్య కొత్త రైలు, రణవావ్ స్టేషన్‌లో రూ.135 కోట్లతో కోచ్ మెయింటెనెన్స్ కేంద్రం, పోర్‌బందర్‌లో రైల్వే ఫ్లైఓవర్, రెండు గతి శక్తి కార్గో టెర్మినళ్లు వంటివి రానున్నాయని వెల్లడించారు. గత 11 ఏళ్లలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా 34,000 కిలోమీటర్ల మేర కొత్త రైల్వే ట్రాకులు వేశామని, ఇది రోజుకు సగటున 12 కిలోమీటర్లతో సమానమని




ఆయన గుర్తుచేశారు. రైళ్ల రాకపోకలను నిలిపివేయకుండానే 1,300 రైల్వే స్టేషన్లను ఆధునీకరించడం భారత రైల్వే చరిత్రలో అపూర్వమైన ఘట్టమని కొనియాడారు. వందే భారత్, అమృత్ భారత్, నమో భారత్ వంటి ఆధునిక రైళ్లను ప్రవేశపెట్టామని, తక్కువ ధర టిక్కెట్లతో అత్యాధునిక సౌకర్యాలున్న 8 అమృత్ భారత్ రైళ్లకు ప్రయాణికుల నుంచి అద్భుతమైన స్పందన వస్తోందని ఆయన అన్నారు. గుజరాత్‌తో పాటు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లలో కూడా డబుల్ ఇంజన్ ప్రభుత్వాల సహకారంతో రైల్వే ప్రాజెక్టులు వేగంగా ముందుకు సాగుతున్నాయని అశ్విని వైష్ణవ్ వివరించారు.

# 968 టీఎంసీల నీటి వాటా వినియోగించుకునెలా ప్రాజెక్టుల నిర్మాణం...

(మొదటి పేజీ తరువాయి..)

మద్దిరాల , తొట్యాల పురం మొదలగు గ్రామాలకు, 17 ఎల్ ద్వారా కుక్కల గూడూరు, నిట్టూరు గ్రామాలకు వ్యవసాయానికి నీరు అందుతోందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిన మంథని నియోజకవర్గం, పెద్దపల్లి జిల్లాకు ఒక ఎకరాకు నీరు అందించలేదని అన్నారు. సుప్రీంకోర్టు జస్టిస్ ఘోష్ అందించిన నివేదికను క్యాబినెట్ ముందు పెడ్తామని తెలిపారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు 38 వేల కోట్లతో నిర్మించి ఉంటే నేడు గోదావరి పరివాహక ప్రాంతంలో కరువు ఉండేది కాదని అన్నారు. 3 బ్యారేజీలు ఫౌండేషన్ బలహీనంగా ఉందని, అక్కడ నీరు నిల్వ చేస్తే 44 ఊర్లు , భద్రాచలం కొట్టుకొని పోతాయని ఎన్.డి.ఎస్.ఏ రిపోర్ట్ అందించిందని అన్నారు. 3 బ్యారేజీల మరమ్మత్తు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. గోదావరి నది పై తెలంగాణ ప్రాంతానికి కేటాయించిన 968 టిఎంసీల నీరు పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా ప్రాజెక్టుల నిర్మాణం చేస్తామన్నారు. గోదావరి నది పరివాహక ప్రాంతంలో మంథని రామగుండం, పెద్దపల్లి ఉన్నాయని, ఇక్కడ సాగు నీరు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. తుమ్మిడిహెట్టి దగ్గర బ్యారేజి నిర్మాణం పునః ప్రారంభం చేసి పూర్తి చేస్తామని అన్నారు. ఇచ్చంపల్లి వద్ద కూడా మరో ప్రాజెక్టు నిర్మిస్తామని అన్నారు. గత ప్రభుత్వం 10 వేల కోట్ల ఖర్చు పెట్టి రేషన్ ద్వారా 2.82 కోట్ల దొడ్డు బియ్యం సరఫరా చేసేదని, ఆ బియ్యం 80 శాతం అక్రమాలకు, రీసైక్లింగ్ కు ఉపయోగపడేదని అన్నారు. ప్రస్తుతం దేశంలో ఎక్కడా లేని విధంగా 3 కోట్ల 17 లక్షల మంది నిరుపేదలకు 13 వేల కోట్ల ఖర్చు చేసి నెలకు 6 కిలోల సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. 8 లక్షల 60 వేల నూతన రేషన్ కార్డుల జారీ చేశామని , రామగుండం ప్రాంతంలో అదనంగా 6500 నూతన రేషన్ కార్డులు మంజూరు చేశామని అన్నారు. దేశంలో ఎక్కడా కూడా 85% జనాభా కు సన్న బియ్యం రేషన్ ద్వారా సరఫరా చేస్తున్నామన్నారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు అందించేలా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,లి ప్రజలకు నాయకులు ఇచ్చిన హామీల అమలు మేరకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. లిమంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ,లి మహిళల అభివృద్ధి కోసం గతంలో ఉమ్మడి రాష్ట్రంలో లక్షాధికారుల చేయాలని లక్ష్యంతో పని చేశామని, నేడు మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. బండ్లవాగు ప్రాజెక్టు నిర్మాణం కోసం గతంలో అనేక ధర్నాలు చేశామని అన్నారు. టెయిల్ ఎండ్ ప్రాంతాలకు సాగు నీరు స్థిరికరణ కోసం పత్తిపాక రిజర్వాయర్ ఎన్ని కోట్ల ఖర్చు చేసినా నిర్మిస్తామని, కోటిన్నర రూపాయల నిధులు మంజూరు చేసే సర్వే కు ఆదేశాలు జారీ చేశామని అన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం వల్ల 2 లక్షల 40 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ,10 వేల ఎకరాల నూతన ఆయకట్టు సృష్టించేందుకు అవకాశం ఉంటుందన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, గోదావరి జలాలు సముద్రంలో కలుస్తున్నాయని, ప్రతి నీటి చుక్కను ఉత్తర తెలంగాణ ప్రాంతాలు వాడుకునేలా ప్రణాళికలు చేయాలన్నారు.

# మహిళల ఆర్థిక స్వావలంబనకై ప్రభుత్వం చేయూత

సదుపాయాన్ని కల్పించడమే కాకుండా, ప్రస్తుతం వారిని ఆర్టీసీ అద్దె బస్సులకు యజమానులు చేస్తోందని అన్నారు. పెట్రోల్ బంకులు, మహిళా శక్తి క్యాంటీన్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, స్కూల్ యూనిఫామ్ ల స్టిచింగ్, సోలార్ విద్యుత్ ప్లాంట్ ల ఏర్పాటు వంటి వాటి ద్వారా స్వయం సహాయక మహిళా సంఘాల ఆర్థిక ప్రగతికి బాటలు వేస్తోందని తెలిపారు. మహిళలు లాభదాయకమైన వ్యాపారాలు నిర్వహించుకునేందుకు వీలుగా వడ్డీ లేని రుణాలను అందిస్తోందని, ఏడాదిన్నర కాలంలోనే మహిళా సంఘాలకు రూ. 26 వేల కోట్ల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశామని మంత్రి వివరించారు. ఇందిరమ్మ ఇళ్లను కూడా మహిళల పేరిట మంజూరు చేస్తూ, వారికి భద్రత కల్పిస్తోందన్నారు. అంతేకాకుండా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రమాద బీమా, లోన్ బీమా వర్తింపజేస్తున్నామని తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ. 500 లకే వంట గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని, రేషన్ కార్డులను కూడా మహిళల పేరుతోనే మంజూరు చేస్తున్నామన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలలో కూడా మహిళా సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించామన్నారు. పేదలు కడుపు నిండా భోజనం చేయాలనే సదాశయంతో తమ ప్రభుత్వం దేశంలోనే మరెక్కడా లేనివిధంగా సన్న బియ్యం పంపిణీ చేస్తోందని తెలిపారు. 60 సంవత్సరాల వయస్సు దాటిన మహిళలకు ఇదివరకు స్వయం సహాయక సఘాలలో సభ్యత్వం ఉండేది కాదని, తాము వచ్చాక వారికి కూడా సభ్యత్వాలు కల్పిస్తూ ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ళను నిర్మించుకునే వారికి లక్ష రూపాయల వరకు వడ్డీ లేని రుణాలను కూడా అందించేలా ఏర్పాట్లు చేశామని గుర్తు చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని మహిళలు అందరూ స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా చేరి, ఆర్థిక అభ్యున్నతికి బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఇదివరకు కేవలం నాలుగు మండలాలతో కూడిన బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గంలో, పరిపాలనా సౌలభ్యం కోసం కొత్తగా మరో ఆరు మండలాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గ కేంద్రమైన బాన్సువాడ మున్సిపాలిటీగా రూపాంతరం చెందిందని అన్నారు. కొత్త మండలాలలో సైతం అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతంగా సేవలు అందించేలా ఒకే చోట అన్ని వసతులతో కూడిన మండల కార్యాలయాల సమీకృత భవన సముదాయాలను నిర్మించడం జరిగిందన్నారు.

## ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌కు

# కర్రుకాల్చి వాతపెట్టాలి

**హైదరాబాద్ ఆగస్టు 03 వెలుతురు:**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మళ్లీ గులాబీ జెండా ఎగరాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టిన గ్రేటర్ హైదరాబాద్ ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానన్నారు. బీఆర్ఎస్ పార్టీకి 50వేల మంది కార్యకర్తల సభ్యత్వం ఉన్న నియోజకవర్గం జూబ్లీహిల్స్ నియోజకవర్గమని.. ఉప ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలువాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అనేక సంక్షేమ పథకాలు ఆగిపోయాయన్నారు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. అధికారంలోకి వచ్చాక బస్తీల్లో ఉండే పేదల ఇండ్లు కూల్చుతున్నదని మండిపడ్డారు.
సీఎం రేవంత్ కొడంగల్ నియోజకవర్గంలో ఎఫ్‌టీఎల్‌లో ఇల్లు కట్టుకున్నాడని.. హైదరాబాద్‌లో రేవంత్, ఆయన సోదరుడు తిరుపతి రెడ్డి ఇల్లు ఎఫ్‌టీఎల్‌లోనే ఉందని.. ఇలా చెప్పుకుంటే పోతే కాంగ్రెస్ నేతల ఇండ్లన్నీ బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్‌లోనే ఉన్నాయన్నారు. కూట్లో రాయి తెయ్యలేని వాడు, ఎట్లో రాయి తీస్తా అని రేవంత్ మాట్లాడుతున్నాడని విమర్శించారు. మాగంటి గోపీనాథ్ చేసిన సేవలకు నివాళిగా, మరొక్కసారి జూబ్లీహిల్స్‌లో గులాబీ జెండా ఎగురవేద్దామని శ్రేణులకు పిలుపునిచ్చారు. 20 నెలల కాంగ్రెస్ అసమర్థ, అవినీతి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. ఎన్నికల ముందు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున్ ఖర్గే వంటి నేతలంతా వచ్చి తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారన్నారు. రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఇప్పుడు తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు.
మోసగాళ్లకు, మోసగాళ్ల పార్టీ అయిన కాంగ్రెస్‌కు తెలంగాణ ప్రజలు గట్టి బుద్ధి చెప్పాలని, రానున్న ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టాలన్నారు. 20 నెలల కాంగ్రెస్ మోసాన్ని చూసిన తర్వాత కూడా కాంగ్రెస్‌కు ఓటు వేస్తే, అన్ని సంక్షేమ పథకాలు ఆగిపోతాయన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ గెలిచిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు ఆగిపోయాయని.. మళ్లీ ఉపఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఒక్క ఓటు వేసినా, ఉన్న పథకాలన్నీ పోతాయన్నారు. కాంగ్రెస్ మోసానికి తెలంగాణ ప్రజలు అంగీకరించారని కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి భావిస్తున్నారన్నారు. కాంగ్రెస్, బీజేపీల ఏకైక ఎజెండా తెలంగాణ రాష్ట్ర సమితిని ఓడించడమేనన్నారు. అందుకే ఈ రెండు పార్టీలు కలిసి తెలంగాణలో కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నారన్నారు. జూబ్లీ హిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులకు తాను ఒక్కటే చెబుతున్నానని.. గెలుస్తామన్న ధీమాతో నిర్లక్ష్యం వద్దని.. గెలుస్తామని ఇంట్లో ఉండకుండా ప్రతి ఒక్కరూ ఇంటింటికి తిరిగి బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలన్నారు. కొందరు ఎమ్మెల్యేలు పార్టీ మారినా మాగంటి గోపినాథ్ బీఆర్ఎస్ పార్టీని వీడలేదని.. ఉపఎన్నిక గెలిచి మాగంటి గోపీనాథ్ అంకితమివ్వాలన్నారు.

## ఎన్నికల సంఘం పిలుపు...

# ఢిల్లీకి కేటీఆర్ బృందం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలోని ఒక ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఢిల్లీ పర్యటనకు సిద్ధమైంది. కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) ఏర్పాటు చేసిన కీలక సమావేశంలో పాల్గొనేందుకు ఈ బృందం ఢిల్లీకి వెళ్లనుంది. రాజకీయ పార్టీలతో ఈసీఐ నిర్వహించనున్న ఈ భేటీ ఆగస్టు 5వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు ఢిల్లీలోని నిర్వాచన్ సదన్‌లో జరగనుంది. ఈ సమావేశానికి హాజరుకావాల్సిందిగా బీఆర్ఎస్ పార్టీకి ఎన్నికల సంఘం కార్యదర్శి అశ్వనీ కుమార్ మోహల్ అధికారికంగా లేఖ పంపారు. తెలంగాణ ముఖ్య ఎన్నికల అధికారి ద్వారా కూడా బీఆర్ఎస్ అధ్యక్షుడికి సమాచారం అందించారు. కేటీఆర్ నాయకత్వంలోని ఈ బృందంలో పార్టీ సీనియర్ నేతలు, మాజీ పార్లమెంట్ సభ్యులు ఉండనున్నారు. రాజ్యసభలో బీఆర్ఎస్ పక్ష నేత కేఆర్ సురేశ్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీలు బోయినపల్లి వినోద్ కుమార్, బాల్క సుమన్, పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఈ బృందంలో సభ్యులుగా ఉన్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఎన్నికల సంస్కరణలు, వివిధ పార్టీలు సమర్పించిన వినతులు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) వంటి కీలక అంశాలపై చర్చ జరగనుంది. బీఆర్ఎస్ పార్టీ గతంలో ఇచ్చిన వినతులు కూడా చర్చకు వచ్చే అవకాశం ఉంది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో రాబోయే ఎన్నికల నేపథ్యంలో ఈ సమావేశానికి రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది. ముఖ్యంగా బిహార్‌తో పాటు ఇతర రాష్ట్రాల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ – ఎస్ఐఆర్) డ్రైవ్‌పై వివాదం నడుస్తున్న తరుణంలో ఈ భేటీ జరగడం గమనార్హం. ఇదే అంశంపై కాంగ్రెస్ సహా ఇతర విపక్షాలు పార్లమెంటు ఉభయ సభలను స్తంభింపజేస్తూ, చర్చకు పట్టుబడుతున్నాయి. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కూడా ఈ వ్యవహారంపై ఆగస్టు 5న బెంగళూరులో నిరసన చేపట్టనున్నారు. ఈ రాజకీయ పరిణామాల మధ్య బీఆర్ఎస్ బృందం ఈసీఐ సమావేశానికి హాజరుకావడం ఆసక్తికరంగా మారింది.

# రూ.3 లక్ష ఎల్ ఓ సి అందజేత

**తిరుమలగిరి వెలుతురు ఆగస్టు 03:**



అనారోగ్యం బారిన పడి సీఎం సహాయ నిధి నుండి ఆర్థిక సాయం మంత్రి కొండా సురేఖ, తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేలు ఆదేశానుసారం తిరుమలగిరి మండల పరిధి తాటిపాముల గ్రామానికి చెందిన బందెల ప్రమీల కొన్ని నెలల అనారోగ్యంతో బాధపడుతున్నారు ఆదివారం రోజున తాటిపాముల గ్రామంలో ఎల్ ఓ సి ఆందజేయడం జరిగింది, అభాగ్యుల పాలిట ఆరాధ్య దైవంగా నిలుస్తున్నా సీఎం రేవంత్ రెడ్డి కి సహకరించిన కోల రమేష్ గౌడ్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయాన్ని అందించిన ముఖ్యమంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు


# కూకట్ పల్లి వినాయక భక్త బృందం నూతన కమిటీ ఎన్నిక...



**కూకట్ పల్లి ఆగస్ట్ 3 వెలుతురు:**

గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణ సందర్భంగా ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా బిజెపి కార్యాలయం వద్ద కూకట్ పల్లి వినాయక భక్త బృందం చైర్మన్ నాయినేని సూర్యప్రకాష్ రావు ఆధ్వర్యంలో శనివారం వినాయక భక్త బృందం నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా రంభప్పగారి రంగారావు, కన్వీనర్ చౌదరి సూర్యారావు, కోశాధికారి అర్షణపల్లి సూర్యారావు, సలహాదారులు అంతయ్యగారి జలంధర్ రావు, నాయినేని పద్మారావు, చౌదరి నర్సింగరావు (ఐడిపిఎల్), వడ్డేపల్లి రాజేశ్వరరావు, ఉపాధ్యక్షులు జి. వెంకట్ రావు, ఏ.వెంకట స్వామి, ఎమ్.ప్రకాష్ రావు, సీ.ఎచ్ శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శిలు జి. పాప రావు, వై. పద్మయ్య, వి. శ్రీనివాస్ రావు, అనంత నాగరాజు, కార్యదర్శులు డి. వెంగళ్ రావు, ఈ. సాయి కుమార్, వై.మల్లేశ్, కే.శంకర్ రెడ్డి, ఏ. దిలీప్, కృష్ణ, ప్రియ సభ్యులు బి.ఉదయ్ కుమార్, కె.రాఘవేంద్ర, ఎ.నర్సింగ్ రావు, ఎమ్.సంతోష్, భాస్కర్ గౌడ్, అరిగే నర్సింగ్ రావు, మంజునాథ్, ఎస్.భారత్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ సూర్య ప్రకాష్ రావు మాట్లాడుతూ కూకట్ పల్లి వినాయక భక్త బృందం ఆధ్వర్యంలో గత 49 సంవత్సరాలుగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. గణనాథుని కృపా కటాక్షాలకు పాత్రులవుతూ భక్తుల మన్ననలను పొందుతున్నామని, అలాగే ఈ సంవత్సరం కూడా ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించడానికి నూతన కమిటీని నియమించుకోవడం జరిగిందన్నారు.

# పహాడిషరీఫ్ సిఐగా రాఘవేందర్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ




**వెలుతురు, తుక్కుగూడ ఆగస్టు 03 :**

పహాడిషరీఫ్ పోలీస్ స్టేషన్ నూతన సీఐగా రాఘవేందర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఆదిబట్ల సీఐగా పనిచేసిన ఆయన పహాడిష రీఫ్ కు బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ సీఐగా పని చేసిన గు రువారెడ్డి కుషాయిగూడ ట్రాఫిక్ పో లీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు. నూతన సీఐగా బాధ్యతలు చేపట్టి న రాఘవేందర్ రెడ్డికి పోలీస్ స్టేషన్ సిబ్బంది, పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వివిధ పా ర్టీల నాయకులు ఆయనను కలిసి సత్కరించి శుభాకాంక్షలు తెలిపా రు. అనంతరం సీఐ మాట్లాడుతూ ప్రజల రక్షణకోసం నిరంతరం పనిచే స్తానన్నారు. అసాంఘిక కార్యకలా పాలపై ఉక్కుపాదం మోపుతామ న్నారు. ఎవరైనా అసాంఘిక కార్య క్రమాలకు పాల్పడితే తమకు సమా చారం అందించాలని సీఐ సూచించారు.

## మర్రికుంట తండాలో సి సి రోడ్డు పనులు ప్రారంభం.


**- ఎంపీ రవిచంద్ర కు కృతజ్ఞతలు తెలిపిన తండావాసులు.**



**ఇనుగుర్తి వెలుతురు ఆగస్టు 3:**
రాజ్యసభ సభ్యులు(ఎంపీ)వద్దిరాజు రవిచంద్ర మానుకోట జిల్లా ఇనుగుర్తి మండలం మీట్య తండ అభివృద్ధికి రూ.10 లక్షల నిధులు మంజూరు చేశారు.రవిచంద్ర సోదరుడు వద్దిరాజు దేవేందర్, పిఏసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న గౌడ్ లు ఆ తండా మాజీ సర్పంచి బానోతు నరేష్ నాయక్ తో కలిసి రూ.5 లక్షలతో ఆదివారం మర్రికుంట తండాలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇనుగుర్తి మండలం ఏర్పాటు సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి గ్రామాల అభివృద్ధి కోసం ఎంపీ రవిచంద్ర నిధులు కేటాయించారన్నారు.కాగా మీట్యా తండ,మర్రికుంట తండా ప్రజలు ఎంపీ రవిచంద్ర కు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు బానోతు రవి నాయక్, మాజీ ఉపసర్పంచ్ భూక్య రాములు,గుగులోతు రవి నాయక్, బానోతు రమేష్,భూక్య వెంకన్న, గుగులోతు శ్రీను, గుగులోతు రాజేందర్,భూక్య ప్రభాకర్, భూక్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మిత్రమా.!మరువలేక పోతున్నాం..

**- వ్యాకర్ణాచారి కుటుంబానికి రూ.25 వేలు అందజేత.**



**ఇనుగుర్తి వెలుతురు ఆగస్టు 3:**
మానుకోట జిల్లా ఇనుగుర్తి మండలం చిన్ననాగారం గ్రామానికి చెందిన పోలోజు వ్యాకర్ణా చారి ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశాడు.ఆయన బాల్యమిత్రులు 1980-81 సం.ఇనుగుర్తి హై స్కూల్ టెన్త్ బ్యాచ్ క్లాస్ మెంట్స్ గాయత్రీ గ్రూప్ ఆఫ్ సంస్థల అధినేత వద్దిరాజు దేవేందర్,పరిపాటి మహెబూబ్ రెడ్డి,చిర్రగోని చంద్రమోహన్,రిటైర్డ్ పిఇటి కందునూరి వెంకటేశ్వర్లు,రవీంద్ర చారి,వాసుదేవ రెడ్డి ఆదివారం వ్యాకరణాచారి ఇంటికి వెళ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.మనం బాల్యంలో కలిసి తిరిగిన తీపి గురుతులు, తరగతి గదిలో చదువుకున్న రోజులు,ఇటీవల గెట్ టుగెదర్ లో పలకరించుకున్న సన్నివేశాలను మరువ మరువలేక పోతున్నాం..మిత్రమా అంటూ గుర్తు చేసుకున్నారు.కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడవద్దని భరోసా ఇచ్చారు. క్లాస్ మెంట్స్ సమకూర్చుకున్నరూ.25వేల నగదును వ్యాకరణాచారి కూతురు భార్గవి దంపతులకు అందజేశారు.

## ఇనుగుర్తి ముత్యాలమ్మకు 6న బోన బోనాల జాతర



**ఇనుగుర్తి వెలుతురు ఆగస్టు 3:**
మానుకోట జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలో ఏటా శ్రావణ మాసంలో నిర్వహించే బోనాల జాతర ఈనెల 6న(బుధవారం)నిర్వహించనున్నారు. ఈ మేరకు బ్రాహ్మణోత్తముల సమక్షంలో గ్రామస్తులు ముహూర్తం నిర్ణయించుకొని గత వారం రోజుల ముందే దండోరా వేయించారు.గ్రామంలోని ముత్యాలమ్మ ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దే పనులు వేగంగా జరుగుతున్నాయి.దీంతో గ్రామస్తులైన భక్తులు బోనాల పండుగకు సర్వం సిద్ధమవుతున్నారు.కోరిన కోరికలు తీరుస్తూ,ప్రజలను పాడి పంటలతో ఆయురారోగ్యాలతో చల్లగా చూసే మహిమాన్విత లోకపావని ముత్యాలమ్మ తల్లి బోనాలకు ఆడబిడ్డలను బంధువులను ఆహ్వానిస్తున్నారు.ఇనుగుర్తి పట్టణమంతా ఒకేరోజు బోనాలు నిర్వహించడంతో భారీ జాతర ప్రత్యక్షం కానుంది. దీంతో ఇనుగుర్తి భక్తజన సందోహంతో సందడిగా మారనుంది.

## ఆటో బావిలో పడిన ఘటనలో చికిత్స పొందుతూ భారతమ్మ కన్నుమూత..




**నెల్లికుదురు వెలుతురు ఆగస్టు 3:**
మానుకోట జిల్లా నెల్లికుదురు మండలం మునిగలవీడు దారిలోని పాడుబడి నీళ్లు లేని బావిలో జులై 27న,ఆటో పడిన ఘటనలో చికిత్స పొందుతూ శ్రీరామ్ భారతమ్మ(65) ఆదివారం కన్నుమూసినట్లు గ్రామస్తులు తెలిపారు.సంబంధిత ఘటనలో మృతురాలి భర్త శ్రీరామ్ నరసయ్య అదే రోజు అక్కడికక్కడే మృతి చెందిన విషయం తెలిసిందే. దీంతో భార్యాభర్తలు కొద్ది రోజుల తేడాతో ఆటో ప్రమాదంలో కన్నుమూశారు.భారతమ్మకు తీవ్ర గాయాలు కావడంతో హైదరాబాదులోని ఓ ఆసుపత్రిలో ఇన్ని రోజులుగా చికిత్స అందించినా ప్రయోజనం లేకుండా పోయిందని గ్రామస్తులు బంధువులు విచారం వ్యక్తం చేశారు.

# అక్షరాల అర్థవంతమైన చదువు చదవాలి

**- గోపా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న గౌడ్**



**ఖమ్మం జిల్లా వెలుతురు ఆగస్టు 03:**
ఆగష్టు 3, 2025 ఉదయం 10 గంటలకు ఖమ్మం జిల్లా గోపా కమిటీ ఆధ్వర్యంలో జిల్లాకు చెందిన 10వ తరగతి ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రతిభా పురస్కార అవార్డు ప్రదానోత్సవం శ్రీ బాలాజీ ఎస్టేట్స్ ఖమ్మం పట్టణంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధులుగా తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ గౌడ్ హజరై మాట్లాడుతూ గౌడ్ జాతి బిడ్డలు ప్రభుత్వ పథకాల ను ఉపయోగించుకుని బాగా చదువుకుని ఉపాధి అవకాశాలు పొందాలని, ఆర్థిక పరిస్థితిని




మేరుగుపర్చుకోని అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. మరో ముఖ్య అతిధి మాజీ ఎం ఎల్ సి బాలసాని లక్ష్మినారాయణ గౌడ్ మాట్లాడుతూ గౌడ్ పిల్లలందరు బాగా చదువుకొావాలని, గౌడ పిల్లల విద్యను ప్రొత్సహించడానికే గోపా ఏర్పడిందని, ప్రభుత్వం కూడా గౌడ్ కులం పరిస్థితి మేరుగుపడటానికే ఖమ్మం జిల్లాలో స్థలం కేటాయించిందని, గౌడ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపడుతున్నామని, త్వరలో మన పిల్లలకు అందుబాటులోకి రాబోతున్నదని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గోపా అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న గౌడ్ హాజరై మాట్లాడుతూ, గోపా ఏర్పాటు చేసి 50 సంవత్సరాలు పూర్తి చేసుకుని రాష్ట్ర వ్యాప్తంగా స్వర్ణోత్సవాల ఉత్సవాలు ప్రతీ జాల్లా హెడ్ క్వార్టర్ లో ఘణంగా జరుపుకుంటున్నామని తెలియజేశారు. చదువు యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ, విద్య కేవలం ఒక గవర్నమెంట్ ఉద్యోగం కోసం మాత్రమే కాదు అనే భావన నుంచి విద్యార్థులు బయటపడాలని అన్నారు., విద్య మానవునికి జ్ఞాణం, ధైర్యాన్ని సంస్కారాన్ని పెంచడమే కాకుండా మానవుల్ని శక్తివంతమైన మహెూన్నతమైన స్థాయికి చేరుకోవడానికి అన్ని విధాలుగా సహాకరిస్తూ మానవున్ని పరిపూర్ణవంతున్ని చేసేది ఒక విద్య మాత్రమే అని తెలియచేశారు. ప్రతీ ఒక్కరూ తమ లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రయత్నిస్తే సాధించలేనిది ఏదీ లేదు అని విద్యార్థులను ప్రోత్సహించారు . విద్యార్థుల తల్లి తండ్రులకు తగిన సూచనలు చేస్తూ, పిల్లలను పెంచే క్రమంలో ఆడ,మొగ అనే తేడాను ఏ మాత్రం చూపించకూడదని అన్నారు .

ఒక వేళ అలా చూపిస్తున్నట్లు ఆ పసి హృదయాలు ఏమాత్రం పసిగట్టినా పిల్లల యొక్క మనోవికాసానికి పెద్ద గొడ్డలి పెట్టు అని తెలియచేయుచూ, మానవునికి రెండు కళ్లు ఎలాగో కుటుంబానికి, సమాజానికి ఆడ,మొగ పిల్లలు కూడా రెండు కళ్ల లాంటి వారు అని చాలా చక్కగా వివరించారు . అలాగే చదువుకునే పిల్లలను ఏ మాత్రం ఆటంక పర్చకుండా అన్ని విధాలుగా ప్రోత్సాహించాలని, చదువు విషయంలో పూర్తిగా వారికే పరిపూర్ణమైన స్వేచ్ఛను ఇస్తూ, అవసరమైన చోట కేవలం సూచనలు, సలహాలు మాత్రమే అందివ్వాలని తల్లిదండ్రులకు సూచించారు. ఖమ్మం జిల్లా గోపా అధ్యక్షులు,బొల్లికొండ శ్రీనివాస్ రావు గౌడ్ సబాధ్యక్షులుగా వ్యవహారించి మాట్లాడుతూ, గోపా ద్వారా చదువుకునే విద్యార్థులను ప్రోత్సహించాలనే సదుద్దేశం తోనే గోపా ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం రోజున జిల్లా లోని వివిధ ప్రాంతాల లోని విద్యార్థులను ఒక చోట చేర్చి, అన్ని విధాలుగా అండగా ఉండి ఆదుకొంటామని తెలియ చేస్తూ మీలో మానసిక ధైర్యాన్ని పెంపొందించే ఉద్దేశం తోనే, ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని వివరించారు. ఎవరికి ఏమైనా ఇబ్బందులు ఉంటే మాకు తెలియజేసినచో సహాకరించగలమని తెలియచేయడం జరిగినది. సమావేశాననంతరం విద్యార్థులను శాలువాతో సత్కరించి, మెమెంటోతో పాటు, ప్రశంశా పత్రం అందచేయడం జరిగినది. ఈ సమావేశానికి రాష్ట్ర కమిటీ తరపున ఆర్గనైజింగ్ సెక్రెటరీలు, గూడెపూరి సాయి వేణు గౌడ్, యల్మకంటి మీరయ్య గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు, ప్రధాన కార్యదర్శి బొలగాని శ్రీనివాస్ రావు గౌడ్, కోశాధికారి గండు యాదగిరి గౌడ్, గౌరవ అధ్యక్షులు డాక్టర్ రాజశేఖర్ గౌడ్, ఏసీపి మల్లయ్య స్వామి గౌడ్, అమరగాని వెంకన్న గౌడ్, కత్తి నెహ్రూ గౌడ్, తిరుమల రావు గౌడ్, డాక్టర్ బొల్లికొండ శ్రీదేవి గౌడ్, డాక్టర్ సురేందర్ గౌడ్, డాక్టర్ ప్రవీణ్ గౌడ్, డాక్టర్ శివాజీ గౌడ్, డాక్టర్ రణధీర్ గౌడ్, సూర్యాపేట జిల్లా కమిటీ తరపున జిల్లా అధ్యక్షులు బూర రాములు గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎరగాని లక్ష్మయ్య గౌడ్, కోశాధికారి అయితబోయిన రాం బాబు గౌడ్, కొత్త పుల్లయ్య గౌడ్, లు పాల్గొన్నారు.

# దుబ్బాక గ్రామంలో స్మశాన వాటికకు దారి తీయాలి

**- గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి.**

**- సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం.**



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 03**
దుబ్బాక గ్రామంలో స్మశాన వాటికకు దారి తీసి గ్రామంలో నెలకొన్న పలు సమస్యలు పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న సమస్యలపై సర్వే నిర్వహించి స్థానిక నాయకులతో కలిసి గ్రామంలో పలు వార్డులను తిరిగి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో స్మశాన వాటిక ప్రధాన రహదారి మూసుకుపోవడంతో దారి లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గ్రామపంచాయతీ అధికారులు చొరవ చూపించి మట్టి పోయించి దారి తీయాలని అన్నారు. ఐదవ వార్డ్ లో డ్రైనేజీ మ్యాన్ హెూల్స్ ధ్వంసమై ప్రమాదకరంగా మారాయని రాత్రి వేళల్లో ప్రజలు ఓపెన్ డ్రైనేజీల్లో పడి ఇబ్బందులు పడుతున్నారని వెంటనే మూతలు ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రామం గుండా వెళ్లే ప్రధాన రహదారి గుంతల మయంగా మారి ప్రయాణాలు ఇబ్బందిగా మారుతున్నాయని వర్షం వస్తే చెరువును తలపిస్తున్నాయని ప్రమాదాల జరుగుతున్నాయని అన్నారు. వెంటనే నూతన రోడ్డు వేయాలని కోరారు. నిర్మాణం చేసి నిరుపయోగంగా ఉన్న పశుమిత్ర భవనాన్ని ఉపయోగంలోకి తీసుకువచ్చి నిత్యం పశు వైద్య అధికారిని అందుబాటులో ఉంచాలని, సుందరయ్య కాలనీలో అండర్ డ్రైనేజీ సమస్య, మంచినీటి సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని అన్నారు.మండల అధికారులు దుబ్బాక గ్రామాన్ని క్షేత్రస్థాయిలో పరిశీల చేసి ప్రజా సమస్యలు తెలుసుకొని సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో గ్రామస్తులతో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు మేడి గణేష్,గ్రామ శాఖ కార్యదర్శి గుండాల ప్రసాద్,మాజీ ఉప సర్పంచ్ గుండాల భిక్షం,సీనియర్ నాయకులు గట్టు నర్సింహా,గట్టు గోపయ్య,వేముల అశోక్,కంబాలపల్లి చంద్రశేఖర్,కంబాలపల్లి శ్రీశైలం ,కంబాలపల్లి మత్యగిరి,గట్టు సుందర్,గట్టు మహేశ్ ,గ్యార నవీన్,కొమ్ము పరమేష్ ,కొమ్ము నరేష్,గట్టు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



## కక్కిరేణి ,రంగమ్మ గూడెంలో ఉన్న పలు సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే కి వినతి పత్రం అందజేసిన సిపిఎం నాయకులు.

**- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 03**
మండలంలోని కక్కిరేణి గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎర్రగడ్డ సెంటర్ లో ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రజలతో కలిసి సంతకాల సేకరణ నిర్వహించడం జరిగింది.అనంతరం గ్రామానికి ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వచ్చిన సందర్భంగా కక్కిరేణి , రంగమ్మగూడెం లో ఉన్న పలు సమస్యలు మొత్తం 23 డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు వేముల సైదులు , గ్రామ శాఖ కార్యదర్శి కన్నెబోయిన యాదయ్య కలిసి ఎమ్మెల్యే కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం రామన్నపేట మండల కమిటీ సభ్యులు వేముల సైదులు మాట్లాడుతూ గ్రామంలో అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నాయని , గ్రామంలో నలదిక్కుల రోడ్లు ఉన్న గుంతలమయంతో అనేక ఇబ్బందులు ప్రజలు ఎదుర్కొంటు న్నారని , అలాగే కోటి రూపాయలతో నిర్మించిన బ్రిడ్జి పనులు పూర్తయిన ఇంక ప్రారంభం కాలేదని , మిషన్ భగీరథ ట్యాంక్ మెట్లు కూలిపోవడంతో వాటర్ ని శుభ్రం చేయాలన్న కార్మికులు ఇబ్బంది పడుతున్నారని గ్రామంలో మహిళా సంఘ బంద భవనం మరియు గ్రంథాలయంతో పాటు నాలుగు అంగన్వాడీ కేంద్రాలకు స్థలము , భవనాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నరని , ఈదులగుపై కల్వర్టు నిర్మించాలని.. తమ్మల్ల బావి వద్ద అడ్డుగోడ నిర్మించాలని ,గంగాదేవి గుడి వద్ద అదనపు ఖాన ఏర్పాటు చెయ్యాలని, రైతులకు ఉపయోగపడే మార్కెట్లో కరెంటు సౌకర్యం కల్పించాలని వినతి పత్రంలో ఉన్న పలు సమస్యలను పరిష్కరించేలా కృషీ చెయ్యాలని ఎమ్మెల్యే ని సిపిఎం నాయకులు విజ్ఞప్తి చేయడం జరిగింది.సంతకాల సేకరణలో పాల్గొన్న వారు వేముల వసంత ,పూలమ్మ ,నాగమణి ,రమణమ్మ , రాధ, భార్గవి లక్ష్మీ అమ్మ నర్మదా పద్మ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి

- జాజుల లింగంగౌడ్

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 03:**



కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు కామారెడ్డిలో బీసీలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం రాష్ట్ర బడ్జెట్లో బీసీల సంక్షేమానికి ప్రతి ఆర్థిక సంవత్సరం 20,000 కోట్లు కేటాయించాలని ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ తరహాలోని బీసీలకు కూడా చట్టబద్ధమైన సబ్ ప్లాన్ తీసుకురావాలని,గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న బీసీ విద్యార్థుల ఫీజుల బకాయిలను తక్షణమే చెల్లించాలని,పూలే ఓవర్సీస్ స్కాలర్షిప్ల సంఖ్యను పెంచాలని, ప్రభుత్వ కాంట్రాక్టులలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని లింగంగౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారినీ, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గారికి విజ్ఞప్తి చేశారు.

## ఆధునిక భావకవులు.

**- కళాధర్ రాజు,వినోద్ రెడ్డి లకు ఘన సన్మానం..**

**నెల్లికుదురు వెలుతురు ఆగస్టు 3:**
జిల్లా కేంద్రం మానుకోట లోని మహర్షి విద్యాలయంలో జరిగిన కవి సమ్మేళనంలో నెల్లికుదురు మండలం శ్రీరామగిరి గ్రామానికి చెందిన ఆధునిక వచన,గద్య భావకవులు ఆదూరి కళాధర్ రాజు,బొమ్మిడి వినోద్ రెడ్డి లకు ఘన సన్మానం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో జనవరి 3,4,5తేదీలలో నిర్వహించే 3వ,ప్రపంచ తెలుగు మహాసభలు పురస్కరించుకొని ముందస్తుగా మానుకోట రచయితల వేదిక,ఆంధ్ర సారస్వత పరిషత్తు సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఈ కవి సమ్మేళనం నిర్వహించారు. అమ్మపై కళాధర్ రాజు,తెలుగు భాష పై వినోద్ రెడ్డి లు రాసి చదివిన కవితలు ఆహూతులైన కవికోవిదులను అలరించాయి. దీంతో రచయితల సంఘం అధ్యక్షులు గుర్రపు సత్యనారాయణ, ముఖ్య అతిథి వెంకటరాణా ప్రతాప్,గజల్ శ్రీనివాస్ లు కళాధర్ రాజును,వినోద్ రెడ్డి లను ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ..తమను సన్మానించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.



# సంపాదకీయం..

# గులాబీకి దూరమౌతున్న కేసీఆర్ సహచరులు

తెలంగాణ మాజీ స్పీకర్ మధుసూదనాచారి.. టిఆర్ఎస్ వ్యవస్థాపక నాయకుడు తెలంగాణ ఉద్యమ కాలం నుంచి కేసీఆర్‌కు కుడి భుజంగా వ్యవహరించిన అత్యంత సన్నిహితుడు. కేటీఆర్ పొలిటికల్ ఎంట్రీ ఇవ్వక ముందు నుంచే ఉమ్మడి వరంగల్ జిల్లా భూపాలపల్లి రాజకీయాల్లో ఫోకస్ అయిన సీనియర్.. అలాంటి నాయకునిపైనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కక్షగట్టారట. రాజకీయాల నుండి పక్కకు తప్పించే ప్రయత్నం చేస్తున్నారట. దీంతో ఆ నియోజకవర్గంలోని రాజకీయాలు .కేసిఆర్ వర్సెస్ కేటీఆర్ అనేలా మారాయన్న టాక్ హాట్ టాపిక్‌గా మారిందిప్పుడు.. కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడు మధుసూదనాచారి. తొలి తెలంగాణ సభాపతి, ప్రస్తుత శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి అంటే తెలుగు రాజకీయాల్లో తెలియని వారు ఉండరు. ఉమ్మడి వరంగల్ జిల్లా భూపాలపల్లి నుండి గతంలో ఎమ్మెల్యేగా గెలిచిన బీసీ నాయకుడు. టీడీపీ ఆవిర్భావ సమయంలో రాజకీయ జీవితం ప్రారంభించి.. టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి కేసీఆర్ కు వెన్నంటి ఉన్న నేత. భూపాలపల్లి నియోజకవర్గంలో మంచి పట్టున్న నాయకుడు. 2014 ఎన్నికల్లో భూపాలపల్లి ఎమ్మెల్యేగా గెలిచి స్పీకర్‌గా పనిచేశారు. 2018లో ఆయనకు టికెట్ ఇవ్వని బీఆర్ఎస్ అధినేత తర్వాత ఆయన్ని ఎమ్మెల్సీని చేశారు. చారిని కాదని గండ్ర వెంకటరమణకు టికెట్ ఇచ్చిన బీఆర్ఎస్. అయితే 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు భూపాలపల్లి టికెట్ ఆశించగా... కాంగ్రెస్ నుండి వలస వచ్చిన సిట్టింగ్ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి టికెట్ ఇచ్చారు. విద్యార్థుల్లో మంచి పలుకుబడి ఉండి, కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడైన బీసీ నేత మధుసూదనాచారిని ఎప్పటి నుండో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యతిరేకిస్తూ వస్తున్నారని చర్చ జరుగుతోంది. అందులో భాగంగానే భూపాలపల్లి ఎమ్మెల్యే టికెట్ మధుసూదనాచారికి కాకుండా గంటల వెంకటరమణ రెడ్డికి వచ్చేలా చేశారని చారి అనుచరులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు రెండు వర్గాలుగా చేరిపోయిన గులాబీ శ్రేణులు బహిరంగంగా ఒకరిపై ఒకరు తీవ్ర ఆరోపణలు చేసుకున్నారు. ఇక చారి వర్గం సపోర్ట్ చేయకపోవడంతో కాంగ్రెస్ అభ్యర్థి చేతిలో గండ్ర వెంకటరమణారెడ్డి చిత్తుగా ఓడిపోయారు. చారికి ఇన్చార్జ్ బాధ్యతలు అప్పగించాలని కోరుతున్న కేడర్. అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన నాటి నుండి ఎమ్మెల్సీ మధుసూదనా చారి, ఆయన కుమారుడు సిరికొండ ప్రశాంత్ భూపాలపల్లి నియోజకవర్గంలో పర్యటిస్తూ వచ్చే ఎన్నికల నాటికి తమ బలం పెంచుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిపై అవినీతి ఆరోపణలు ఉండడం, పార్టీ శ్రేణులను పట్టించుకోకపోవడంతో.. పార్టీ క్యాడర్



మధుసూదనా చారికి తిరిగి ఇన్చార్జ్ బాధ్యతలు అప్పగించాలని కోరుకుంటోందంట. క్యాడర్ అభీష్టం మేరకు నియోజకవర్గంలో తరచూ పర్యటనలు చేస్తూ, ప్రత్యేక కార్యాలయాన్ని మధుసూదనాచారి ప్రారంభించుకున్నారు. నియోజకవర్గంలో బీసీ ప్రభావం ఎక్కువ ఉండడం, మధుసూదనా చారి సైతం బీసీ కావడంతో ద్వితీయ శ్రేణి నాయకుల నుండి చారికి మంచి సపోర్ట్ లభిస్తోందంటున్నారు. భూపాలపల్లి గండ్రదే అని ప్రకటించిన కేటీఆర్. అయితే ఇన్నాళ్లు సైలెంట్ గా ఉన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, భూపాలపల్లి నియోజకవర్గంలో తన ప్రభావం పూర్తిగా తగ్గిపోతుందని గ్రహించి తిరిగి కుట్రలకు తెరలేపారని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతుంది. స్థానిక సంస్థలు ముంచుకొస్తున్న వేళ చారి ప్రభావంతో పార్టీ పూర్తిగా.. తన చేయి దాటి పోతుంది అని గ్రహించి నియోజకవర్గంలో కేటీఆర్ పర్యటన చేయించినట్లుగా గుసగుసలు వినిపిస్తున్నాయి. కేటీఆర్ భూపాలపల్లి పర్యటన సందర్భంగా తనని సెగ్మెంట్లో భవిష్యత్తు నాయకుడిగా ప్రకటించాలని గండ్ర ప్రాధేయపడ్డారంట. అందుకే భూపాలపల్లి జిల్లాలోని ముఖ్య కార్యకర్తల సమావేశంలో భూపాలపల్లి నియోజకవర్గం గండ్ర వెంకటరమణ రెడ్డి దే అంటూ కేటీఆర్ ప్రకటన చేశారంట. స్థానిక సంస్థల ఎన్నికల్లో చారి వర్గానికి చెక్ పెట్టే ప్రయత్నాలు. అంతేకాకుండా, మధుసూదనాచారి సేవలు రాష్ట్రస్థాయిలో అవసరం ఉన్నాయంటూ, భూపాలపల్లి నియోజకవర్గంలో మధుసూదనాచారి అవసరం లేదని కేటీఆర్ వ్యూహాత్మకంగా వ్యాఖ్యానించారంట. అయితే ఈ వ్యాఖ్యలపై చారి అనుచరులు భగ్గుమంటున్నారట. అసెంబ్లీ ఎన్నికల ముందు మధుసూదనాచారి కి కాకుండా, అక్రమార్కుడైన గండ్రకు టికెట్ ఇచ్చి, పార్టీ ఓటమికి కేటీఆర్ కారకుడయ్యారని మండిపడుతున్నారట. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల ముందు మధుసూదనా చారిని పక్కకు పెట్టాలని ప్రయత్నం చేస్తే సహించబోమని చారి వద్ద వాపోతున్నారట. త్వరలోనే భూపాలపల్లి నియోజకవర్గంలో పర్యటన చేయాలంటూ చారి అనుచరులు ఆయనపై వత్తిడి తెస్తున్నారంట. కేటీఆర్ తీరు కేసీఆర్‌ను వ్యతిరేకించే విధంగా ఉందని చర్చ. మాజీ ఎమ్మెల్యే గండ్ర, ఎమ్మెల్సీ మధుసూదనా చారి వర్గాలుగా విడిపోయిన బీఆర్ఎస్ శ్రేణులు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారట. మరోవైపు కేటీఆర్ తీరు కేసీఆర్ ను వ్యతిరేకించే విధంగా ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల ముందు చారికి రావాల్సిన టికెట్‌ను అడ్డుకుని ఓటమి కారకుడైన కేటీఆర్ మరోసారి అదే తప్పు చేస్తున్నారని చారి అనుచరులు వాపోతున్నారట. మరోవైపు రాజకీయ పండితులు మాత్రం కేసిఆర్ సన్నిహితులను కేటీఆర్ రాజకీయాలను తప్పించే ప్రయత్నం చేస్తున్నారని అభిప్రాయపడుతున్నారు. కేసీఆర్ సన్నిహితులు రాజకీయంగా పాతుకుపోతే భవిష్యత్తులో తన సోదరి, ఎమ్మెల్సీ కవితకు సపోర్ట్ చేసే అవకాశం ఉందని, అందుకే ముందస్తు వ్యూహంతోనే కేటీఆర్ వ్యవహరిస్తున్నారని పొలిటికల్ సర్కిల్స్ లో టాక్ నడుస్తోంది. కేటీఆర్‌తో తేల్చుకోవడానికి సిద్ధమవుతున్న మధుసూదనాచారి. మొత్తానికి భూపాలపల్లి నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై మధుసూదనా చారి ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తోంది. తానో.. కేటిఆరో తేల్చుకునేందుకు త్వరలోనే భూపాలపల్లి నియోజకవర్గంలో సభలు ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్నారట. తన వెంట కేసీఆర్ ఉండగా.. కేటీఆర్ కుప్పిగంతులు పనిచేయవని.. త్వరలోనే భూపాలపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని చెప్పినట్లు చారి అనుచరులు స్పష్టం చేస్తున్నారు. మొత్తానికి భూపాలపల్లిలో కేసీఆర్ వర్గం వర్సెస్ కేటీఆర్ వర్గం అన్నట్లు తయారైన బీఆర్ఎస్ రాజకీయం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

# ఓటు కోసం వంచన..!

# బీసీలపై రాజకీయ ద్రోహం..?



మన్నారం నాగరాజు

***భారత రాజ్యాంగం అందించిన సమానత్వం, న్యాయం అనే మూల్యాలు కేవలం పుస్తకాలకే పరిమితమైపోయాయి. దేశ జనాభాలో 50 శాతం పైగా ఉన్న బీసీలు, రాజకీయ రిజర్వేషన్ విషయంలో దారుణంగా పక్కన పెట్టబడ్డారు. ఇది అనుకోకుండా జరిగిన తప్పిదం కాదు - చిత్తశుద్ధి లేని పాలకవర్గాల శుద్ధ అధికారం కోసం సున్నితంగా నడిపిన కుట్ర. 1953లో ఏర్పడిన కాకాలేర్కర్ కమిషన్, 1979లో ఏర్పడిన మండల కమిషన్ ం రెండూ బీసీల పరిస్థితిని అధ్యయనం చేసి, రిజర్వేషన్ల అవసరాన్ని స్పష్టం చేశాయి. కానీ, ఈ నివేదికలు గవర్నమెంట్ రికార్డుల్లో పడి మసిగిపోయాయి. కాంగ్రెస్ పార్టీ ఈ నివేదికలపై చర్య తీసుకోవడానికి దాదాపు మూడు దశాబ్దాలు తీసుకుంది. ఇదే పార్టీ, బహుజనుల పేరు చెప్పుకుంటూ, వారి హక్కులను కాలరాసింది.***

మండల కమిషన్ సిఫార్సులను 1990లో విపరీత ఒత్తిళ్ల మధ్య అమలు చేసినట్లు కనపడినా, వాస్తవంగా ఇది రాజకీయం చేసిన తర్వాతి దశ. ముందస్తుగా బీసీల పట్ల స్పష్టమైన కార్యాచరణ ఉంటే, ఈ సామాజిక సమానత్వ పోరాటం అప్పటికే విజయవంతమయ్యేది. 1961లో రాష్ట్ర శాసన సభల్లో బీసీలకు ఇచ్చిన రాజకీయ రిజర్వేషన్‌ను తొలగించిన ఘనత కూడా కాంగ్రెస్‌కే దక్కుతుంది. బీసీల నేతలు రాజకీయంగా ఎదగకుండా చేయాలన్నా, వారి ప్రాతినిధ్యాన్ని అణిచివేయాలన్నా ప్రయత్నమే అది. ఇది తాత్కాలిక పొరపాటు కాదు, శుద్ధంగా సామాజికంగా అణచివేతకు తీసిన రాజకీయ నిర్ణయం. దీని దుష్పరిణామాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. డాక్టర్ అంబేద్కర్‌ను భారతరత్నకు ఎంపిక చేయడంలో 34 సంవత్సరాల ఆలస్యం ఎందుకు? 1956లో ఆయన మరణించాక కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎందుకు ఆయన సేవలకు గౌరవం ఇవ్వలేదు? ఇది సామాజిక న్యాయంపై అవగాహన లేకపోవడం కాదు. ఇది వారిలోని చిత్తశుద్ధి లోపం, ఆయన చెప్పిన శాసన సమానత్వాన్ని స్వీకరించలేని పాలకుల పౌరుషనష్టం. 1990లో జనతాదళ ప్రభుత్వం అంబేద్కర్‌కు భారతరత్న ప్రకటించకపోతే, కాంగ్రెస్ ఇంకా ఎంతకాలం ఆలస్యం చేసేదో చెప్పలేం.





## బీజేపీ వ్యతిరేకత - మాటల్లో బహుజన వాదం, కర్మల్లో శూన్యం

బీజేపీ, మండల కమిషన్ అమలు సమయంలో తీవ్రంగా వ్యతిరేకించింది. కమండలం వాదం పేరుతో భారతదేశ యాత్ర నినాదాలు చేసినా, బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెంచే విధంగా చట్టాలు తేవడానికి, అధికారాల్లో అవకాశాలు కల్పించడానికి ప్రయత్నం చేయలేదు. ఇప్పటికీ బీసీ సీఎంలు, బీసీ జాతీయ అధ్యక్షులు లేని పార్టీగా కొనసాగుతుంది. పూర్తిగా అధికారం ఉన్నా, బీసీలకు సింహాసనం ఇవ్వని బీజేపీ కూడా కాంగ్రెస్‌కే మినహాయింపు కాదు. అది ఎన్ని వర్గాలకు చెందిన మంత్రులను నియమించినా, బీసీలకు గౌరవప్రదమైన హోదాలు ఇవ్వడంలో విఫలమైంది. మౌనమౌయిన మేధావులు - చరిత్ర ముందుంచిన ప్రశ్న తాము బహుజన వాదులమని చెప్పుకునే మేధావులు బీసీల రాజకీయ ద్రోహాలపై నిశ్శబ్దంగా ఉండటం నిజంగా ఆందోళన కలిగించే విషయం. వేదికలపై ఓ రకమైన నైతికత, సమానత్వం గురించి గొప్పగా ఉపన్యాసాలు ఇచ్చే వారు, అసలు బీసీల వాస్తవ పరిస్థితిని, రాజకీయంగా ఎదుర్కొంటున్న ద్రోహాన్ని ప్రశ్నించడంలో మాత్రం విఫలమవుతున్నారు. ఉద్యమాలప్పుడు కనిపించరు. ఎన్నికల సమయంలో అబద్ధ ప్రచారాలకి బలవుతుంటారు. ఇదంతా చర్చలోకి తీసుకురావాల్సిన ముఖ్యమైన అంశం.

బీసీలు దేశంలో సంఖ్యాపరంగా ఎంతో శక్తివంతమైనవారు అయినప్పటికీ, పాలనలో, రాజకీయాల్లో న్యాయం జరగలేదు. దీనికి ప్రధాన కారణం కేంద్రంలో, రాష్ట్రాల్లో దశాబ్దాలుగా అధికారం లో ఉన్న కాంగ్రెస్ పార్టీ. 75 సంవత్సరాలుగా అధికారాన్ని ఉపయోగించుకొని బీసీలను రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబెట్టే విధంగా వ్యవస్థలు నడిపిన కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు బీసీ ప్రేమ తాలూకూ ప్రకటనలు ఓ రాజకీయ హద్దుగోడ దాటి వ్యూహమే. కాంగ్రెస్ నిజంగా బీసీల పక్షపాతి అయితే, దశాబ్దాల పాలనలో కేంద్ర క్యాబినెట్‌లో గనుక ఒక బీసీ వ్యక్తిని ప్రధాని చేసినా లేదా బీసీ సముదాయానికి చెందిన వారిని కీలక మంత్రిత్వ పదవుల్లో నియమించినా ఎందుకు కనిపించలేరు? బీసీలను గౌరవించాల్సిన చట్టాలు, కమిషన్లు, వర్గీకరణలు అన్నీ ఇప్పటికీ అమలు కాలేదు. ఓబీసీ గణన (%దీజ ఝర్వ ఎవఅంబం%) చేయడంలో కూడా కాంగ్రెస్ పార్టీ మౌనమే ధరించింది. ఇప్పుడు ఎన్నికలు దగ్గరపడటంతో బీసీ రిజర్వేషన్లు పెంచుతామంటూ మాటలు చెబుతున్నారు. ఇది ఓ మాయాజాలంలా మారింది. 50 ఏళ్లు పాలించిన తర్వాత ఇప్పుడు వారి పట్ల ప్రేమ చూపించడం నమ్మశక్యం కానిది. ఇలాంటి పరిస్థితుల్లో మేధావులు, ముఖ్యంగా తాము బహుజన వాదులమని చెప్పుకునే వారు, ఆ పార్టీని ప్రశ్నించకుండా వెనకేసుకోవడం బాధాకరం. బీసీల పట్ల జరిగే అన్యాయాన్ని వారు చూస్తూ ఊరుకుంటే, సమాజం వారికి ఎందుకు మేధావులుగా గౌరవం ఇవ్వాలి? నిజమైన బహుజన వాదం అంటే బహుజనుల కోసం నిలబడి మాట్లాడటం, పోరాడటం, ప్రశ్నించడం. అలాంటి ధైర్యం లేకుండా పదవుల కోసం లేదా మనోభావాలకు భంగం రాకూడదనే భయంతో నిశ్శబ్దంగా ఉండటం ఆచరణాత్మక స్వార్థమే. ఈ నిష్క్రియత బీసీల సమాజాన్ని మోసం చేసే ప్రమాదకర మౌనం. ఇకపై బహుజన వాదమంటూ చెప్పుకునే వారు, బీసీల పక్షాన నిలబడాలంటే కేవలం మాటలకే పరిమితం కాకుండా, పాలక వర్గాలపై నిజమైన పోరాటానికి దిగాలి. లేదంటే వారు కూడా కాంగ్రెస్ వంటి పార్టీలు చేసిన ద్రోహానికి భాగస్వాములే అవుతారు.

## రాజ్యాంగ పుస్తకం పట్టుకుని మాట్లాడితే చాలునా? పాపాలే కాదు, పక్షపాతాలు కూడా విమర్శలకు లొంగాలి

రాహుల్ గాంధీ ఇటీవల సభలలో రాజ్యాంగ పుస్తకం పట్టుకుని మాట్లాడటం ఎంతో ప్రభావవంతంగా కనిపించవచ్చు. కానీ ఒక్క పుస్తకం పట్టుకుని ప్రసంగించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ గతంలో చేసిన పాపాలు, పాలనలో చూపిన పక్షపాత ధోరణులు క్షమాభిక్ష పొందలేవు. ప్రజాస్వామ్యంలో నైతిక బాధ్యత అనే అంశం ఎంతో కీలకం. ఒక పార్టీగా కాంగ్రెస్‌కి పునరుత్థానం కావాలంటే, గతంలో చేసిన తప్పులను అంగీకరించి, వాటిపై నిష్పక్షపాత విశ్లేషణ చేయాల్సిన అవసరం ఉంది. లేకపోతే ఈ రోజుల్లో చేస్తున్న ప్రసంగాలు ఓటు కోసం రచించిన స్క్రిప్ట్‌లుగానే మిగిలిపోతాయి. రాజ్యాంగం అంటే కేవలం ఒక పుస్తకం కాదు - అది మన ప్రజల ఆశయాల ప్రతిబింబం. కానీ గతంలో కాంగ్రెస్ పాలనలో రాజ్యాంగ విలువలు అనేక సందర్భాలలో గాలికొదిలినట్టుగా ప్రవర్తించింది. బీసీలకు (బ్యాక్‌వర్డ్ క్లాసుల) రిజర్వేషన్ విషయంలో తీసుకున్న వైఖరిని చూస్తే స్పష్టంగా తెలుస్తుంది. రాహుల్ గాంధీ మాటల్లో బీసీలకు న్యాయం చేస్తామని చెబుతారు, కానీ వాస్తవంగా చరిత్ర చూస్తే కాంగ్రెస్ పార్టీ అనేక సార్లు బీసీల హక్కులను పట్టించుకోలేదు. రిజర్వేషన్ల విషయంలో అస్పష్టత, ఆకస్మిక నిర్ణయాలు, అధికార వ్యామోహం వల్ల అనేక సామాజిక వర్గాలు అన్యాయాన్ని ఎదుర్కొన్నాయి. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ మళ్లీ తమను బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అనుకూలంగా చూపించేందుకు ప్రయత్నిస్తోంది. కానీ ప్రజలు ప్రశ్నిస్తున్నారు - గతంలో మీరు ఎందుకు మౌనంగా ఉన్నారు? బీసీలకు రాజ్యాంగపరంగా హక్కులు కల్పించాల్సిన సమయంలో ఎందుకు వెనకడుగు వేసారు? బీసీలకు రిజర్వేషన్‌లను పూర్తిగా అమలు చేయకుండా వాయిదా వేయడం, వాటిపై బలమైన వాదనలు లేకపోవడం వంటి విషయాలు ఇప్పటికీ ప్రజల మెదళ్లలో నిలిచిపోయాయి. ఈ పరిస్థితుల్లో రాహుల్ గాంధీ రాజ్యాంగ పుస్తకాన్ని చూపించి ప్రసంగించినా, ఆ మాటలకు నైతిక బలం ఉండాలంటే కాంగ్రెస్ పార్టీ గత పాపాలను అంగీకరించి ప్రజలకు న్యాయంగా చెలామణీ అవ్వాలి. అది జరగకపోతే ఆయన మాటలు రాజకీయ నాటకంగా కనిపించటం తప్ప, ప్రజల్లో విశ్వాసాన్ని కలిగించవు. రాజకీయ నాయకులు ఒక్క మాటలతో కాదు %–% చర్యలతో నమ్మకం కలిగించాలి. బీసీల పట్ల న్యాయం చేయాలంటే, వారు ఎదుర్కొంటున్న ఆర్థిక, సామాజిక వెనుకబాటుతనాన్ని గుర్తించి, ప్రత్యేకంగా సమర్థవంతమైన విధానాలు రూపొందించాలి. రిజర్వేషన్ల అమలు, విద్యా, ఉపాధి అవకాశాల్లో సమానత్వం కల్పించేందుకు పార్టీగా తాము ఎలాంటి కృషి చేస్తున్నామో స్పష్టంగా ప్రజల ముందుంచాలి. ఇది చేయకపోతే, వారి మాటలు, హావభావాలు, పట్టుకున్న పుస్తకాలు - అన్నీ కేవలం ఓటు కోసం వేసిన మేకప్‌గా మిగిలిపోతాయి. నిజమైన మార్పు మాటల ద్వారా కాదు, బాధ్యతతో కూడిన చర్యల ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది. తెలంగాణ కాంగ్రెస్ - వాగ్దానాలు మరిచిన పాలన తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ప్రకటన చేసింది. “కామారెడ్డి డిక్లరేషన్” ద్వారా ఇది స్పష్టమైన హామీగా వెలువడింది. రాష్ట్ర ప్రజలు, ముఖ్యంగా బీసీలు, ఈ హామీపై నమ్మకం ఉంచి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చారు. అయితే, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ హామీని నేరుగా అమలు చేయకుండా, ఆర్డినెన్స్ రూపంలో గవర్నర్ ద్వారా రాష్ట్రపతికి పంపించడం జరగడం అనేక అనుమానాలకు దారి తీస్తోంది. ఇంతవరకు వచ్చిన అనుభవాలను చూస్తే, గత పాలకులు కూడా ఇలాగే కేంద్రానికి పంపిన పేరుతో ప్రక్రియను లాక్కెళ్లి చివరికి బీసీలకు తగిన న్యాయం చేయకుండా తప్పించుకున్నారు. ఇప్పుడు అదే తంతు మళ్లీ జరుగుతోందా అన్న అనుమానం వస్తోంది. భారత రాజ్యాంగం ప్రకారం 50% కంటే ఎక్కువ రిజర్వేషన్లు ఇవ్వకూడదని న్యాయస్థానాల ఆదేశాలున్నాయి. అయినప్పటికీ, సెక్షన్ 9 ప్రకారం సోషల్ అండ్ ఎడ్యుకేషనల్ బ్యాక్వర్డ్ క్లాసుల వివరాలను ప్రజాగణన (సెన్సస్) ద్వారా సేకరించి, తగిన సమర్థనతో రిజర్వేషన్లను కొనసాగించవచ్చు. అంటే, చట్టపరమైన మార్గాల ద్వారా ఈ హామీని అమలు చేయవచ్చు %–% కానీ ఆ పొలిటికల్ విల్ కావాలి. కాబట్టి, 42 శాతం రిజర్వేషన్ అంశం కేవలం ఎన్నికల హామీగా మిగిలిపోవడం కాకుండా, అమలులోకి రాలేకపోతే అది బీసీలపై నమ్మక ద్రోహమే అవుతుంది. ఇది రాష్ట్ర ప్రజల నమ్మకాన్ని దెబ్బతీసే వ్యవహారం. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇప్పటికైనా బీసీల ఆశల్ని నెరవేర్చేలా ధైర్యంగా నిర్ణయం తీసుకునే బాధ్యత ఉంది.

## ధర్మపోరాటం కోసం - రాజకీయం కాదు, ఉద్యమం కావాలి

బీసీ రాజకీయ ప్రాతినిధ్యం పెరగాలంటే, ఏబీసీడీ వర్గీకరణ తక్షణం అమలులోకి రావాలి. బీసీలకు 50% జనాభాకు తగిన ప్రాతినిధ్యం లభించేలా నూతన చట్టాలు తీసుకురావాలి. అధికార పార్టీ అయినా, ప్రతిపక్షమైనా - బహుజన వాదం మీద నిజమైన నమ్మకాన్ని నెరవేర్చాలి. బీసీ మేధావులు మౌనం విడిచి సంఘర్షణ బాటలో నడవాలి. వేదికలపై ఊదరగొట్టడం కాదు, న్యాయ పోరాటానికి మార్గదర్శకత్వం అవసరం. బహుజన మేధావులు సమాజాన్ని మారుస్తే తప్ప, పాలకులు మారరు.

బీసీలు జనాభాలో 50% ఉన్నా, రాజకీయంగా 10% లోపే ప్రాతినిధ్యం కలిగి ఉండటం ం ఈ దేశ వ్యవస్థపై ఓ నిలువెత్తిన ప్రశ్నార్థకం. ఇది కేవలం పార్టీలు చేసిన తప్పు కాదు. బీసీ సంఘాలు, మేధావులు, విద్యావంతులు సమిష్టిగా దూరంగా ఉండటమే దీనికి ప్రధాన కారణం. కుటుంబ రాజకీయం, డబ్బు ఆధిపత్యం, వంశపారంపర్యం ం ఇవన్నీ బీసీలకు రాజకీయం దూరం అయ్యేలా చేశాయి. రాజకీయాల్లో బీసీలు మిగిలిన వర్గాలకు మద్దతుదారులుగా మారారు. నాయకత్వ హక్కును నిలబెట్టుకునే స్థితికి రాలేదు. ఇది భవిష్యత్తులో సరిదిద్దాల్సిన అపవాద స్థితి. ఒక్క మాటలో చెప్పాలంటే - బీసీలకు ఇప్పుడు అవసరమైనది కేవలం హామీలు, నినాదాలు కాదు. అవసరమైనది పాలనా దిశ మార్పు. నిజమైన బహుజన నాయకత్వాన్ని స్థాపించడానికి, బీసీ మేధావులు మౌనం విడిచిపెట్టి ఉద్యమ పథంలోకి రావాలి. జాతీయ పార్టీలు మతపరమైన పథకాలు అమలు చేస్తూ, కులపరమైన వాటికి వ్యతిరేకత చూపడం ద్వంద్వ ధోరణి. ఇది ఓటు రాజకీయానికి చేసే నాటకం. దీనికి బలయ్యేది ం బీసీ సామాజిక వ్యవస్థ. అందుకే ం ఇప్పుడు బీసీ ప్రజలకు చైతన్యం అవసరం, రాజకీయ ప్రాతినిధ్యం అవసరం, మార్పు అవసరం. ఇకబీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూడటం అనేది భారత రాజకీయాల్లో ఒక గాఢమైన వ్యవహారంగా మారింది. ఎన్నో సంవత్సరాలుగా అన్ని పెద్ద పార్టీలు బీసీల హక్కులు, అభివృద్ధి గురించి పెద్ద పెద్ద మాటలు చెబుతున్నా, వాటిని అమలు చేయడంలో చిత్తశుద్ధి కనిపించలేదు. ఎన్నికల సమయం వస్తే వారి సమస్యలు గుర్తొస్తాయి, ఎన్నికలు ముగిశాక మరిచిపోతారు. ఇది ఓటు కోసం వంచన. బీసీలకు రాజ్యాధికారాల్లో సరైన ప్రాతినిధ్యం లేకపోవడమే కాకుండా, అనేక ప్రభుత్వ కమిటీల్లోనూ, పాలనలోనూ బీసీ వర్గాలకు తగ్గ స్థానం దక్కడం లేదు. ఓటర్లలో విస్తృత జనాభా కలిగిన ఈ వర్గం, అధికారానికి వచ్చిన తరువాత మరిచిపోబడటం రాజకీయ ద్రోహమే కాదు, ప్రజాస్వామ్యానికి నెగెటివ్ సంకేతం కూడా. ఇకపై బీసీ వర్గాలు తమ సమస్యల పరిష్కారానికి చైతన్యంతో, ఐక్యతతో ముందుకెళ్లాల్సిన అవసరం ఉంది. తమ సమస్యలపై గళమెత్తే, చర్యలు తీసుకునే పార్టీలకే మద్దతు ఇవ్వాలి. విశ్వాసానికి తగిన నాయకత్వాన్ని తయారుచేసుకోవాలి. ప్రతిసారి మోసపోతూ ఉండకూడదు. వంచనపై గట్టి సమాధానం ఇచ్చే సమయం ఆసన్నమైంది. బీసీలపై జరిగే రాజకీయ ద్రోహాన్ని తిప్పికొట్టాలంటే, రాజకీయ శక్తిగా తమను తామే నిలబెట్టుకోవాలి. అప్పుడే వారి వోటుకు విలువ పెరుగుతుంది, హక్కులు సాధ్యం అవుతాయి.

## సిఎం రిలిప్ పండ్ నిరుపేద కుటుంబాలకు వరం

**- ఇబ్రహీంపట్నం మాజీ మార్కెట్ డైరెక్టర్ లొంగరి మల్లేష్ మాజీ సర్పంచ్ పాతులోత్ మంగ శ్రీనివాస్ నాయక్**



**మంచాల వెలుతురు ఆగష్టు 3:**
మంచాల మండలం బండలమూర్ గ్రామంలో అనారోగ్యంతో ప్రవేట్ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్నసపవట్ అచ్చాలి కి వైద్యం ఖర్చుల కోసం ప్రియతమా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిగారి సహకారం తోవచ్చిన సిఎం రిలీప్ పంద్ చెక్ ను అచ్చాలికి అందజేసిన బండలేమూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈసందర్భంగా ఇబ్రహీంపట్నంమార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లొంగారిమ ల్లేష్ బండ లేమూర్ మాజీ సర్పంచ్ పాతులోత్ మంగ శ్రీనివాస్ నాయక్ మాట్లాడు తూ వైద్యం చేయించు కోలేనిస్థితిలో ఊన్నపెద ప్రజలకోసం అ నాడు కాంగ్రెస్, పార్టీప్రభుత్వంస్వర్గీయ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం తీసుకు వచ్చి కార్పొరేట్ హాస్పిటల్లో ప్రతిపెద వైద్యంచేయించుకునేలచేశాడుఅన్నారు నేడు అదే రాజీవ్ఆరోగ్యశ్రీపథకం వైద్యంకోసంకాంగ్రెస్,పార్టీముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి పది లక్షలకు పెంపు చేయటంతో వైద్యం చేయించుకొని స్థితిలోఉన్నపెదప్రజలకు భరోసాకల్పించినగణత కాంగ్రెస్ పార్టీ ప్రభు త్వానికే దక్కింది అన్నారు వైద్యం ఖర్చులకోసం ప్రభుత్వం అంద జేసే సిఎం రిలిప్ ఫండ్. పెదప్రజలకు వరం అన్నారు ఈకార్యక్రమంలో బండలేమూర్ కాంగ్రెస్.పార్టీ గ్రామశాఖ అధ్య క్షుడు ముత్యాల ఐలయ్యయాదవ్ సినియ ర్ నాయకుడు నాతి చంద్రయ్య గౌడ్ మాజీ సర్పంచ్ జాపాల ఈశ్వర్ ఎర్ర హన్మంత్ గౌడ్, జోగు రాజు తదితరులు పాల్గొన్నారుద

## ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరికి గాయాలు

**- మానవత్వాన్ని చాటిన పోతుల మైపాల్ రెడ్డి**



**వెలుతురు నారాయణఖేడ్ ఆగస్టు 03 :**
నారాయణఖేడ్ మండల పరిధిలోని జగన్నాథ్‌పూర్ వద్ద ఆదివారం చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. ఎదురెదురుగా వచ్చిన ద్విచక్రవాహనాలు బలంగా ఢీకొనడంతో మెత్రి నాగేష్ మరియు తోర్నల్ నర్సింలు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన జరిగిన సమయంలో ఆ దారిన వెళ్లుతున్న పోతుల మైపాల్ రెడ్డి మానవత్వాన్ని చాటుతూ తన వాహనంలోనే బాధితులను నారాయణఖేడ్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై స్థానికులు ఆయన సహాయసత్వాన్ని ప్రశంసించారు.

## మార్కండేయ ఆలయంకు వంట సామాగ్రి అందజేత





**వెలుతురు నారాయణఖేడ్ ఆగస్టు 03 :**
కరీంనగర్ జిల్లా కొడిమ్యాల వాస్తవ్యులు సామల మునిస్వామి మల్లేశ్వరిల కుమారుడు నారాయణఖేడ్ పట్టణంలో వైద్య విభాగంలో ప్రజలకు మంచి సేవలు అందిస్తున్న సామల శ్రీనివాస్– సునీత పుణ్య దంపతులు పురాసన గోత్రం కూతురు రిషిక, కొడుకు మునిశ్వర్ లు నారాయణఖేడ్ పట్టణంలోని అత్యంత మహిమాన్వికమైన బ్రహ్మ సూత్ర శివ లింగ శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి కావలసిన వంట సామాగ్రిని, కురుమ బాల్కొండ సత్యగామ గ్రామ నివాసి శ్రీ బాలాజీ డిస్ట్రిబ్యూటర్ వారు 50 స్టీల్ ప్లేట్లను ఆదివారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధిలో భాగంగా వంటసామగ్రి అందించిన శ్రీనివాస్ సునీత దంపతులకు వారి కుటుంబ సభ్యులకి శ్రీ చంద్రమౌళీశ్వర కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. ఇదేవిధంగా భక్తులు తమకు తోచిన విధంగా ఆర్థిక సహాయం అందించి ఆలయ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు.

## ప్రజా సమస్యలపై జహీరాబాద్ పట్టణంలో సిపిఎం బస్తీబాట

**- ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాల విఫలం...**



**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 03:**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, ప్రాజా సమస్యల పరిష్కారానికి, ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు రేపటి నుండి సిపిఎం ఆధ్వర్యంలో జహీరాబాద్ పట్టణంలో బస్తి బాట కార్యక్రమం నిర్వహిస్తున్నామని సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్.మహిపాల్ తెలిపారు. ఆదివారం శ్రామిక్ భవన్ లో ఏర్పాటు చేసిన సిపిఎం, ప్రజా సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మహిపాల్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్య పెట్టేందుకే ప్రయత్నం చేస్తున్నాయని ప్రత్యేకించి స్థానిక సంస్థల్లో ప్రజా సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం సరైనది కాదని, జహీరాబాద్ పట్టణంలో ఎక్కడ చూసినా సమస్యలు వెల్లువెత్తుకున్నాయని, రోడ్లు, మురికి కాలువలు సమస్యలు, పెన్షన్ల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, అనేక వార్డులో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని వాటిపై సర్వేలు నిర్వహించి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సలీముద్దీన్, ముతబిర్, బక్కన్న, రాజేష్, నరేష్, బాల్ రాజ్, దుర్గా ప్రసాద్, మహేశ్వర్, నారాయణ, బాబు, తదితరులున్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎన్నికలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు ప్రభుత్వం అమలు చేస్తుంది

### కాంగ్రెస్ పార్టీ మంచాల మండలం కిసాన్ సెల్ అధ్యక్షుడు కావాలి బుగ్గరాములు ముదిరాజ్



**మంచాల వెలుతురు ఆగష్టు 3:**
మంచాలమండలంకేంద్రంలోకాంగ్రెస్ పార్టీ మంచాల మండలం కిసాన్ సెల్ మండలం అధ్యక్షుడు కావాలి బుగ్గరాములు ముదిరాజ్, మాట్లాడుతూ కాంగ్రెస్,పార్టీ ఎన్నికలసమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం రైతులకు రెండులక్షలలోపు రుణమాఫీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రతి కుటుంబానికి రెండువందలయూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పెద వాళ్లకు సన్నబియ్యం పంపిణీ రాజీవ్ ఆరోగ్యశ్రీ పదిలక్షలకు పెంపు ఇళ్లు లేని ప్రతి పెదవాడు ఇళ్లు నిర్మించుకోవటానికి ఐదులక్షలరూపాయలతో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు రైతుల పండించిన వరిపంటకు మద్దతుధర క్వింటాలుకు ఐదువందలరూపాయలు బోనస్, రైతులకు వ్యవసాయానికి ఉచితవిద్యుత్, రైతుభరోసా ఇంక అర్హులైనవారందరికీ సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతు ప్రజలకు ఇచ్చినమాట ప్రకారం సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన ఎలా ఉంటుందో చేసి చూపిస్తున్న గొప్ప ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్నారు కావాల ని బి అర్ ఎస్ బీజేపీ పార్టీ నాయకులు ప్రభుత్వం ప్రజలకు ఇచ్చినవాగ్దానాలు నేరవేర్చటంలేదు అనిఅనటం మానుకోవాలి అన్నారు కాంగ్రెస్,పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రిరేవంత్,రెడ్డిగారి పాలనలో తెలంగాణ రాష్ట్రప్రజలు సంతోషంగా ఉన్నారు అన్నారు

## నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టీస్ కమిషన్

### సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఎం డి మైనోద్దిన్ ఖురేషి నియామకం



**వెలుతురు నారాయణఖేడ్ ఆగస్టు 03 :**
నారాయణ్ ఖేడ్ ప్రాంతీయ కార్యాలయం లో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టీస్ కమిషన్ జాతీయ చైర్మన్ మహతాబ్ రాయ్,ఇండియా ఇన్చార్జి బి సర్వెందర్,రాష్ట్ర చైర్మన్ రహీం వారి ఆదేశానుసారంగా ఆదివారం రోజున నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టీస్ కమిషన్ జిల్లా అధ్యక్షుడు కృష్ణ , ఏర్పాటు చేసిన సమావేశం లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రహీమ్ సమావేశం నిర్వహించి నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టీస్ కమిషన్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఎం డి మైనోద్దీన్ ఖురేషి కు నియమిస్తున్నట్లు నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టీస్ కమిషన్ తెలంగాణ స్టేట్ చైర్మన్ అబ్దుల్ రహీం పేర్కొన్నారు. గతంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజా సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందించి పరిష్కరించుటకు తన వంతు కృషి చేయడం జరిగిందని అందుకోసం సమాజ సేవకు మరింత కృషి చేసేందుకు, మానవ హక్కుల పరిరక్షణ, అవినీతి నిర్మూలన కొరకు సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎం డి మైనోద్దీన్ ఖురేషి ను నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. తనపై నమ్మకముతో ఎంపిక చేసిన నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ రహీమ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు మైనోద్దీన్ ఖురేషి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బైండ్ల కృష్ణ, డివిజన్,జిల్లా చైర్మన్ రాజ్కుమార్, న్యాల్ కల్ మండల అధ్యక్షుడు నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి**

**-అదనపు జిల్లా కలెక్టర్ నగేష్**





**మెదక్ న్యూస్,03 ఆగస్టు:-**
మెదక్ పట్టణంలో మున్సిపల్ అధికారులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని ఈ విషయంలో ప్రజలు సైతం అధికారులు, సిబ్బందికి సహకరిం చాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు.వంద రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా శనివారం అదనపు కలెక్టర్ పట్టణంలోని 23, 31వ వార్డుల్లో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి తడి, పొడి, హానికరమైన చెత్తను వేరుచేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాల్సిందిగా తెలిపారు.అలాగే ప్రస్తుత వర్షాకాలం లో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా దోమలు వ్యాప్తి చెందకుండా అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిందిగా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, సిబ్బందిని అడిషనల్ కలెక్టర్ నగేష్ ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో నెలకొన్న నీటి సమస్యపై అడిషనల్ కలెక్టర్ నగేష్ దృష్టికి తీసుకురాగా వెంటనే నీటి సమస్యను తీర్చాలని బోరు మోటార్ల ద్వారా పాత నల్లాలు వచ్చేలా చూడాల్సిందిగా సూచించారు.ఈ కార్య క్రమంలో మెదక్ మున్సిపల్ ఇంఛార్జి శానిటరీ ఇన్స్ పెక్టర్ నాగరాజు,ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ వెంకటేశ్, వార్డు అధికారులు, శానిటరీ జవాన్లు, వాటర్ వర్క్, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## అభినందనీయుడు శిల్పి బస్వరాజ్

**- రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్**

**- అంబేద్కర్ విగ్రహావిష్కరణలో ఘన సన్మానం**





**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 03:**
వికారాబాద్ జిల్లా పట్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ విగ్రహం రూపొందించిన శిల్పి హెూతి బస్వరాజ్‌ను ఆయన అభినందించారు. తెలంగాణ రాష్ట్రానికి కళాఖండాల రూపంలో వన్నెతరం తీసుకొచ్చిన బస్వరాజ్ అభినందనీయుడని ప్రశంసించారు. అంబేద్కర్ విగ్రహం రాష్ట్రంలో మూడవ అతిపెద్ద విగ్రహంగా ఉండటం విశేషంగా నిలిచింది. సంగారెడ్డి జిల్లా న్యాల్ కల్ మండల కేంద్రానికి చెందిన బస్వరాజ్ ఇప్పటికే దేశంలోని అనేక మహనీయుల విగ్రహాలను శిల్పంగా ఆవిష్కరించిన ఘనత కలిగి ఉన్నారు. మహాత్మా బసవేశ్వరుడు, శివాజీ, స్వామి వివేకానంద, భక్త రామదాసు, భగత్ సింగ్, రాణా ప్రతాప్, గౌతమ బుద్ధుడు, కొమరం భీమ్, మదర్ థెరిసా, చాకలి ఐలమ్మ, తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ తదితరుల విగ్రహాలను తయారు చేసిన కృషి ఆయన్ను ప్రత్యేక వ్యక్తిగా నిలిపిందని స్పీకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బస్వరాజ్‌ను పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం

**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 03:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ వెంకటరమణ కాలనిలో ఆదివారం జరిగిన బోనాల ఉత్సవాల్లో ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం పాల్గొని శ్రీ పోచమ్మ, శ్రీ బాలమ్మ దేవతలను దర్శించుకొని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... శ్రీ పోచమ్మ, శ్రీ బాలమ్మ అమ్మవార్ల ఆశీస్సులతో నియోజకవర్గం లో సమృద్ధిగా వర్షాలు కురిసి, ప్రజలంతా సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మాజీ కౌన్సిలర్ నామా రవికిరణ్, వెంకట్, శికారి గోపాల్, చెంగల్ జైపాల్, నర్సింహ రెడ్డి, శికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



## అమ్మ ఆశీస్సులు ... చల్లని దీవెనలు అందరిపై ఉండాలి

**- మాజీ మంత్రి, నియోజకవర్గం డాక్టర్ ఏ. చంద్రశేఖర్...**



**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 03:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని వెంకట రమణ కాలనీ లో జరిగిన శ్రీ పోచమ్మ, బాలమ్మ అమ్మవార్ల విగ్రహా ప్రతిష్టాపనలో మాజీ మంత్రి, జహీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ ఏ. చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొని అమ్మ వారి దీవెనలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అమ్మ వారి కృపా ఆశీస్సులు, చల్లని దీవెనలు నియోజకవర్గ ప్రజల పై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎ.యం.సి. డైరెక్టర్ వంశీ రాజ్, కాంగ్రెస్ నాయకులు సిద్దన్న పాటిల్, వీరారెడ్డి, మూర్జల్, శ్రీనివాస్ నాయక్, శ్రీనివాస్, శాంసన్, గౌసోద్దీన్, జామీల్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ నిధులతోనే ప్రజా సంక్షేమ పథకాలను

**- అప్పం శ్రవణ్, బీజేపీ యువ నాయకులు...**



**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 03:**
తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు రాంచందర్ రావు పిలుపు మేరకు సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని శాంతినగర్ లో బీజేపీ నాయకులు అప్పం శ్రవణ్ ఆధ్వర్యంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు "మహా సంపర్క్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో సాధించిన ప్రగతిని, చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు అప్పం శ్రవణ్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు లబ్ది పొందుతున్నారని తెలిపారు. అలాగే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, నెరవేర్చని హామీలపై ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమలో స్థానిక బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓబీసీ మహాసభ పోస్టర్ ఆవిష్కరించిన కాట శ్రీనివాస్ గౌడ్



**పటాన్‌చెరు వెలుతురు ఆగష్టు 03:**
జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న అఖిల భారత జాతీయ ఓబీసీ 10వ మహాసభ ఈ నెల ఆగస్టు 7, 2025 న గోవాలోని శ్యాంప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ మహాసభకు సంబంధించిన పోస్టర్‌ను పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓబీసీల హక్కుల పరిరక్షణకు ఇలాంటి కార్యక్రమాలు అవగాహన కలిగించే వేదికలుగా నిలుస్తాయన్నారు.

## ఈనెల13న నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**- రిటైర్డ్ ఆప్తాలమిక్ ఆఫీసర్ శివారెడ్డి**

**వెలుతురు న్యూస్, అచ్చంపేట ఆగస్టు 3:**
నాగర్ కర్నూల్ జిల్లా అందత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం రాంనగర్ కాలనీ, రామకృష్ణ టాకీస్ రోడ్డు లోని శోభ ఆప్టికల్ లో ఈ నెల13 బుధవారం ఉ: 9గం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు రిటైర్డ్ ఆప్తాలమిక్ ఆఫీసర్ బి.శివారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ శిబిరంలో రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి,క్యాటరాక్ట్ పోరగల వారినీ ప్రత్యేక అంబులెన్స్ ద్వారా లయన్ రాంరెడ్డి కంటి ఆసుపత్రి,ఎనుగొండ, మహబూబ్ నగర్ కి పంపించి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించనునట్లు ఆయన తెలిపారు.రోగులకు ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచితంగా రక్త పరీక్షలు,సాధారణ పరీక్షలు,ప్రతిరోజు నిర్వహిస్తారని అన్నారు. శిబిరానికి వచ్చే ముందు ఆధార్ కార్డు,ఓటర్ కార్డ్,లేదా రేషన్ కార్డ్ జిరాక్స్ కాపీని తమ వెంట తెచ్చుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు కింద కనబరిచిన ఫోన్ నెంబర్లను సంప్రదించాలని తెలిపారు. 9440454284,8106333324

# ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి

- నల్లమల్ల ప్రాంతంలో పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలి
- ఉపాధ్యాయులు విధులలో అలసత్వం వహించరాదు
- ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**వెలుతురు న్యూస్, అచ్చంపేట ఆగస్టు 3:**
ఆదివాసి గిరిజన ఉపాధ్యాయులతో అచ్చంపేట అంబేద్కర్ ప్రజా భవన్ నందుఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లమల్ల ప్రాంతంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఆదివాసి గిరిజన ఉపాధ్యాయులు పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపునకు ప్రత్యేక కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులకు కావలసినటువంటి మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున కృషి చేస్తుందని అన్నారు. నాణ్యమైన విద్యను అందించేందుకు గిరిజన ఆదివాసి ఉపాధ్యాయులు పాఠశాలలో విద్యార్థులకు అందుబాటులో ఉంటూ విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. పాఠశాల నిర్వహణలో మౌలిక వసతులు లేకపోయినా ఎలాంటి సమస్యలు వచ్చిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఉన్నత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన ఉపాధ్యాయులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# కుటుంబ భరోసా ప్రతీ ఒక్కరికీ అందడ మే లక్ష్యం...

- జిల్లా యూనియన్ పటిష్టంగా తయారవ్వాలి



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 03**
ఫోటో, వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు హుస్సేన్ ప్రతీ ఫోటో, వీడియో గ్రాఫరికీ కుటుంబ భరోసా అందడమే లక్ష్యంగా రాష్ట్ర యూనియన్ కృషి చేస్తుందని ప్రొఫెషనల్ ఫోటో, వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.హుస్సేన్ అన్నారు. ఆవివారం మంచిర్యాల మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని వేంపల్లి ఎస్వీఎస్ ఫంక్షన్ హాల్లో మంచిర్యాల జిల్లా ప్రొఫెషనల్ ఫోటో, వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు అప్పాసు రాము, ప్రధాన కార్యదర్శి శ్వాస తిరుపతి, కోశాధికారి ముక్కెర స్వామిలతో మూడేళ్ల పదవిలో ఫోటో, వీడియో గ్రాఫర్లకు అందుబాటులో ఉంటూ సంక్షేమానికి కృషి చేయాలంటూ ప్రమాణ స్వీకారం చేయించారు. అంతకు



ముందు ఫోటో మాంత్రికుడు డ్యాగురే చిత్ర పటానికి పూలమాల వేసి అనంతరం జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా మృతి చెందిన ఫోటో, వీడియో గ్రాఫర్ల ఆత్మశాంతికి రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. జిల్లా మాజీ భాధ్యులు తమ భాధ్యతలను నూతన కార్యవర్గానికి అప్పగించిన అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు హుస్సేన్ మాట్లాడుతూ, ప్రతీ ఫోటో, వీడియో గ్రాఫర్ అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర యూనియన్ భాధ్యతగా తీసుకుంటుందని అన్నారు. ఇకపై రాష్ట్ర యూనియన్ నుంచి నీట్, ఐఐటీలో సీటు సాధించే పిల్లలకు రూ. 5 వేలు, ఫోటో, వీడియో గ్రాఫర్ కుటుంబ పెద్దగా ఉండి మరణిస్తే ఆ కుటుంబంలోని పిల్లలకు రూ.5 వేలు ఇలా ఆర్థిక సహాయం అందించనున్నామని తెలిపారు. ప్రధానంగా జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉన్న ఫోటో, వీడియో గ్రాఫర్ల కుటుంబ భరోసా పథకం ద్వారారూ. 5 లక్షల వరకు ఆర్థిక సహాయం అందుతుందని తెలియజేస్తూ జిల్లా అసోసియేషన్ పటిష్టంగా ఉంటూ ఫోటో, వీడియో గ్రాఫర్లకు చేయూతగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రొఫెషనల్ ఫోటో, వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవి, ఉపాధ్యక్షులు మహేశ్, ఉదయ్, మహిళా అధ్యక్షురాలు జయమాధురి, మహిళా ఉపాధ్యక్షురాలు ఆశాల శారద, దక్షిణ భారత ప్రతినిధి రాజేశ్వర్రెడ్డి, మాజీ గౌరవ అధ్యక్షుడు ఎంకే.రాము, మాజీ ఉపాధ్యక్షుడు కనకయ్యగౌడ్, ఆదిలాబాద్, నిర్మల్, పెద్దపల్లి, కరీంనగర్, వరంగల్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు, జిల్లాలోని ఆయా మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, సభ్యులు, ఫోటో, వీడియో గ్రాఫర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో కొనసాగుతున్న లొల్లి...

# కవిత, జగదీశ్ రెడ్డి మధ్య మాటల తూటాలు!

- బీఆర్ఎస్‌లో తారాస్థాయికి చేరిన నేతల మధ్య విభేదాలు
- మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర స్థాయిలో విమర్శలు
- జగదీశ్ రెడ్డి ఓ 'లిల్లిపుట్' అని, కేసీఆర్ లేకపోతే ఆయనెవరని వ్యాఖ్య
- తనపై కొందరు పార్టీ నేతలే కుట్ర చేస్తున్నారని కవిత ఆరోపణ
- కవిత వ్యాఖ్యలకు జగదీశ్ రెడ్డి ఘాటుగా బదులు, సెటైర్లు
- కేసీఆర్ శత్రువుల మాటలను కవిత వాడుతున్నారని జగదీశ్ రెడ్డి ఆరోపణ



**హైదరాబాద్ ఆగస్టు 03 వెలుతురు:**
బీఆర్ఎస్ పార్టీలో అంతర్గత విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిపై పరోక్షంగా విరుచుకుపడ్డారు. జగదీశ్ రెడ్డిని 'లిల్లిపుట్' అంటూ సంబోధించిన కవిత, కేసీఆర్ నీడలో బతికే ఆయనకు సొంత అస్తిత్వం లేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. దీనిపై జగదీశ్ రెడ్డి కూడా అంతే స్థాయిలో స్పందిస్తూ సెటైరికల్ కౌంటర్ ఇచ్చారు.

ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడిన కవిత, తనపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేస్తున్న అనుచిత వ్యాఖ్యల వెనుక బీఆర్ఎస్‌లోని కొందరు ముఖ్య నేతల హస్తం ఉందని సంచలన ఆరోపణలు చేశారు. "పార్టీలోని ఒక అగ్రనేత ప్రోద్బలంతోనే నాపై ఇలాంటి వ్యాఖ్యలు చేయిస్తున్నారు. అందుకే బీఆర్ఎస్ నేతలు ఎవరూ దీనిపై మాట్లాడటం లేదు" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. జగదీశ్ రెడ్డిని ఉద్దేశిస్తూ, "కేసీఆర్ అనే నీడ లేకపోతే మీరెవరు? నల్గొండ జిల్లాలో పార్టీని నాశనం చేశారు. తర్వాత పార్టీలో చేరిన ఓ చిన్న నేత కూడా నా విశ్వసనీయతను ప్రశ్నించే స్థాయికి వచ్చారు" అని మండిపడ్డారు.
తనను ఒంటరిని చేసి, పక్కన పెట్టాలని చూస్తున్నారని, అయితే కర్మ సిద్ధాంతాన్ని నమ్ముతానని, చేసిన వారికి తగిన ఫలితం దక్కుతుందని కవిత అన్నారు. కొద్ది నెలల క్రితం కేసీఆర్‌కు రాసిన లేఖ లీక్ అయిన నాటి నుంచి కవిత అసంతృప్తితో ఉన్న విషయం తెలిసిందే. "కేసీఆర్ ఒక దేవుడు, కానీ ఆయన చుట్టూ రాక్షసులు చేరారు" అని ఆమె గతంలో చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా గుర్తుచేశారు.

**కవిత వ్యాఖ్యలపై జగదీశ్ రెడ్డి స్పందన**

కవిత చేసిన తీవ్ర వ్యాఖ్యలపై మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి కూడా ఎక్స్ వేదికగా ఘాటుగా స్పందించారు. "నా ఉద్యమ ప్రస్థానానికి సంబంధించి కవితమ్మకు ఉన్న జ్ఞానానికి నా జోహార్లు. కేసీఆర్ శత్రువులైన రేవంత్, రాధాకృష్ణ లాంటి వారు నా గురించి మాట్లాడిన మాటల్ని ఆమె మరొక్కసారి వల్లె వేసేందుకు చేసిన ప్రయత్నానికి నా సానుభూతిని తెలియజేస్తున్నా" అంటూ ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

## ఏటీఎంలలో రూ. 500 నోట్లు బంద్?

# వైరల్ మెసేజ్‌పై కేంద్రం క్లారిటీ

- ఏటీఎంలలో రూ. 500 నోట్ల పంపిణీ నిలిపివేతపై ఫేక్ న్యూస్
- ఆర్‌బీఐ ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని కేంద్రం స్పష్టీకరణ
- రూ. 500 నోట్లు యథావిధిగా చెల్లుబాటు అవుతాయని వెల్లడి
- ఇలాంటి వదంతులను నమ్మవద్దని ప్రజలకు సూచన
- గతంలోనూ ఇలాంటి ప్రచారాన్ని ఖండించిన ప్రభుత్వం

**హైదరాబాద్ ఆగస్టు 03 వెలుతురు:**
ఏటీఎంల ద్వారా 500 రూపాయల నోట్ల జారీని నిలిపివేయాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఆదేశాలు జారీ చేసిందంటూ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారమవుతున్న సందేశం పూర్తిగా అవాస్తవమని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆర్‌బీఐ అలాంటి ఆదేశాలేవీ ఇవ్వలేదని, ప్రజలు ఇలాంటి తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దని హెచ్చరించింది.

**వైరల్ మెసేజ్‌లో ఏముంది?**

2025 సెప్టెంబర్ 30 నాటికి ఏటీఎంల నుంచి రూ. 500 నోట్ల జారీని నిలిపివేయాలని ఆర్‌బీఐ బ్యాంకులను ఆదేశించిందని ఓ సందేశం వాట్సాప్‌లో చక్కర్లు కొడుతోంది. 2026 మార్చి 31 నాటికి 90 శాతం, సెప్టెంబర్ 30 నాటికి 75 శాతం ఏటీఎంలలో ఈ నోట్ల పంపిణీ ఆగిపోతుందని ఆ సందేశంలో పేర్కొన్నారు. ప్రజలు తమ వద్ద ఉన్న రూ. 500 నోట్లను మార్చుకోవాలని, భవిష్యత్తులో ఏటీఎంలలో కేవలం రూ. 100, రూ. 200 నోట్లు మాత్రమే అందుబాటులో ఉంటాయని కూడా అందులో ఉంది.



**ప్రభుత్వం ఏం చెప్పింది?**

ఈ వైరల్ సందేశంపై ప్రభుత్వ అధికారిక మీడియా సంస్థ అయిన ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) ఫ్యాక్ట్ చెక్ విభాగం స్పందించింది. ఆర్‌బీఐ అలాంటి సూచనలేవీ చేయలేదని, రూ. 500 నోట్లు చట్టబద్ధంగా చెల్లుబాటు అవుతాయని స్పష్టం చేసింది. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ఓ పోస్ట్ పెట్టింది. "సెప్టెంబర్ 2025 నాటికి ఏటీఎంల నుంచి రూ. 500 నోట్ల పంపిణీని నిలిపివేయాలని ఆర్‌బీఐ బ్యాంకులను కోరిందా? ఈ మేరకు వాట్సాప్‌లో వ్యాపిస్తున్న సందేశం పూర్తిగా అవాస్తవం. ఆర్‌బీఐ నుంచి అలాంటి ఆదేశాలు జారీ కాలేదు. రూ. 500 నోట్లు చెల్లుబాటులోనే కొనసాగుతాయి" అని పీఐబీ ఫ్యాక్ట్ చెక్ తన పోస్టులో పేర్కొంది.
గత నెలలో కూడా ఇలాంటి వదంతే సోషల్ మీడియాలో వైరల్ అయిందని, అప్పుడు కూడా దానిని ఖండించామని అధికారులు గుర్తుచేశారు. కరెన్సీకి సంబంధించిన ఏ సమాచారాన్నైనా నమ్మే ముందు ఆర్‌బీఐ లేదా పీఐబీ వంటి అధికారిక వర్గాల ద్వారా నిర్ధారించుకోవాలని, ఇలాంటి మోసపూరిత సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు.

## వీరశైవ లింగాయత్ కమిటీ ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించిన 18వ మహా పాదయాత్రలో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్





**పటాన్‌చెరు వెలుతురు ఆగస్టు 03:**
శ్రావణ మాసం పురస్కరించుకొని, పటాన్‌చెరు పట్టణంలోని జెపి కాలనీ శ్రీ ఉమామహేశ్వర దేవాలయం నుండి బొంతపల్లి శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం వరకు వీరశైవ లింగాయత్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన 18వ మహా పాదయాత్ర ఘనంగా ప్రారంభమైంది.ఐఈ పాదయాత్రలో భాగంగా పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ వద్ద పాదయాత్ర బృందాన్ని ఆత్మీయంగా కలిసి, పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గారు పాదయాత్రలో పాల్గొన్నారు. భక్తి, ఆధ్యాత్మికత మరియు సమాజ సేవకు మార్గదర్శకంగా నిలిచే ఈ పాదయాత్రలో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## విద్యార్థి ఉమేశ్ కుటుంబానికి 10లక్షల ఆర్థిక సహాయం....



**వెలుతురు, కల్వకుర్తి 03 ఆగస్టు :**
గత శివరాత్రి రోజు వెల్దండ మండ లంలోని గుండాలలో శ్రీఅంబారామ లింగేశ్వర స్వామి ఆలయం వద్ద ఉన్న కోనేరు.. ప్రమాద ఘటనలో మరణించిన పెరుమాళ్ళ ఉమేశ్ కుటుంబానికి ప్రభుత్వం తరఫున ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అండగా నిలిచారు. సీఎం సహాయ నిధి నుండి రూ.10,00,000/- (పది లక్షల రూపాయలు) ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి మంజూరు చేయించి, ఆదివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో ఉమేష్ నాన్న పెరుమాళ్ళ రాములు, అమ్మ లక్ష్మీలకు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో గుండాల దేవాలయ కమిటీ చైర్మన్ మల్లేపల్లి సందీప్ రెడ్డి, కిసా న్ సెల్ తాలూకా అధ్యక్షులు మల్లేప ల్లి పర్వత్ రెడ్డి, రాజేశ్ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు అరుణ్ కొమ్ము అంజయ్య,కొమ్ము లింగమయ్య, వావిళ్ళ తిరుపతయ్య, ఆలయ అర్చకులు కృష్ణయ్య, నరహరి శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాస్ కార్యక్రమం తో నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా దిద్దాలి

- వయోజన విద్యాశాఖ డైరెక్టర్ డా. జి.ఉషారాణి




**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 03**



నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం కొరకు ఉల్లాస్ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని వయోజన విద్యాశాఖ డైరెక్టర్ డా. జి.ఉషారాణి అన్నారు. ఆదివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భావన సముదాయంలోని జిల్లా వయోజన విద్యా కార్యాలయాన్ని సందర్శించి జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్ తో కలిసి ఉల్లాస్ కార్యక్రమం పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ నిరక్షరాస్యతను పూర్తిగా తగ్గించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని, వయోజనులైన ప్రతి ఒకరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఆండాలమ్మ కాలనీలో వయోజన విద్య కార్యక్రమాల ద్వారా వృత్తి శిక్షణ, అక్షరాస్యత పొందిన మహిళలతో మాట్లాడి వారి అనుభవాలను తెలుసుకున్నారు. వయోజన విద్య ద్వారా అక్షరాస్యులై ఓపెన్ టెన్త్, ఇంటర్ ద్వారా ఉన్నత చదువులను చదువుకోవడం ఎంతో మందికి ఆదర్శమని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ ఆఫీసర్ చౌదరి, సత్యనారాయణమూర్తి, డి.ఆర్.పి. సుమన్ తదితరులు పాల్గొన్నారు.